# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 23, ఫిబ్రవరి 2023 16 పేజీలు




## నృసింహునికి విశేష పూజాక్రతువులు




**-ధ్వజారోహణము, అగ్ని ప్రతిష్ట, బేరిపూజ, దేవతాహ్వానం, హోవనం**

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారి క్షేత్రం యాదాద్రిలో వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండో రోజైన బుధువారం పలు కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం నిత్య ఆరాధనలు,

2లో...

## అన్నదాతకు తప్పని..

# అవస్థలు



**లోవోల్టేజితో కాలిపోతున్న విద్యుత్ మోటార్లు**

**కెపాసిటర్లను ఏర్పాటు చేయాలంటున్న రైతులు**

**రైతన్నకు భారంగా పరిణమించిన వ్యవసాయం**

**నడిగూడెం, ప్రభాతవార్త**

అన్నం పెట్టే రైతన్నకు అవస్థలు తప్పడం లేదు. ప్రతి సంవత్సరం ఏదో ఒక ప్రతిబంధకంతో ఇబ్బందులు పడుతున్నారు. పంట చేతికొచ్చే సమయానికి అకాల వర్షాలు కురవడం, తెగుళ్ల సోకడం, పంట దిగుబడి తగ్గడం తదితర సమస్యలు రైతులను వెంటాడుతున్నాయి. సమస్యలను అధిగమించేందుకు రైతులు తీసుకుంటున్న చర్యలు ఆశించిన ఫలితాలు ఇవ్వడం లేదు. పెట్టుబడి పెరిగి రైతులపై భారం పడుతుంది. ఆరుగాలం కష్టించినప్పటికీ ఆశించిన దిగుబడి రావడం లేదు. పెట్టిన పెట్టుబడి సైతం కూడా పూడడం లేదు. ఫలితంగా అప్పులపాలవ్వాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ యాసంగిలో వరి సాగు చేసిన రైతులు ఏదో ఒక సమస్యను ఎదుర్కొంటున్నారు. ఒకటి కాగానే మరొక సమస్య

2లో..



కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సత్యవతిరాథోడ్, ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి →

2లో..

## రాష్ట్రంలో అన్ని విధాలా

# అభివృద్ధి

**- రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలి**

**- గిరిజనశాఖ మంత్రి సత్యవతి రాథోడ్**

**మేళ్ళచెరువు ఫిబ్రవరి 22 ప్రభాతవార్త**

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో శిరస్సున గంగతో విరాజిల్లుతున్న శ్రీస్వయంభు శంభులింగమును బుధవారం రాష్ట్ర గిరిజన శాఖమంత్రి సత్యవతిరాథోడ్, ఎంపి బడుగుల లింగయ్యయాదవ్,

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం

# పనులపై సమీక్ష

**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ:**

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులకు సంబంధించి సామాజిక తనిఖీల ఆడిట్ పేరాలకు సంబంధించిన తగు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. బుధవారం



2లో...

## దేశం చూపు

# కెసిఆర్ వైపు

**కోదాడ రూరల్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో ఎనిమిది సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందిందని, తమకు కూడా తెలంగాణ మోడల్ పాలన కావాలనే ఆకాంక్షతోనే దేశం యావత్ ప్రజలు ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి





2లో..

## నెరవేరని..

# హామీ

**గూండాల, ప్రభాతవార్త : రైతాంగాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం అర్హులైన రైతులందరికీ ఎకరానికి రూ.5వేలు చొప్పున రైతు బంధు పథకం కింద రైతుల ఖాతాలో జమ చేస్తున్నట్లు డిశంబర్ 29,2022న గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దాదాపు 54 రోజులు గడిచిపోతున్నా రైతుల ఖాతాల్లో పూర్తి స్థాయిలో రైతు బంధు నిధులు జమకు నోచుకోలేదు.**

**రైతుల ఖాతాలో జమ కానీ రైతు బంధు నిధులు**

యాదాద్రి భువనగిరి జిల్లాలో సుమారుగా 26,10,52 రైతులకు గాను సుమారు 2 లక్షల రైతులకు రైతు బంధు నిధులు జమ చేసినట్లు తెలుస్తుంది. వాస్తవంగా జిల్లాలో జనవరి మొదటి వారం వరకు పట్టదాసు పాస్‌పుస్తకాలు పొందిన రైతులందరికి ఎకరాకు రూ.5వేలు చొప్పున రైతుబంధు నిధులు జమ

# అన్నదాతకు తప్పని అవస్థలు

(మొదటి పేజీ తరువాయి..)

ఉత్పన్నమవడంతో పాలుపోవడం లేదు. ఈ యాసంగిలో పొట్ట దశలో ఉన్న వరి పైర్లకు అగ్గి తెగులు సోకడంతో వ్యవసాయశాఖ అధికారుల సూచనలు పాటించి మందులను పిచికారీ చేసి అగ్గి తెగులు నివారణకు చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలో వేల రూపాయలు వెచ్చించాల్సిన పరిస్థితి నెలకొంది. ఆ తరువాత త్రీ ఫేస్ కరెంట్ సరిగా ఇవ్వకపోవడంతో రైతులు ఆందోళనలు చేపట్టారు. విద్యుత్ సబ్‌స్టేషన్లను ముట్టడించారు. రహదారులపై రాస్తారోకోలు, ధర్నాలు నిర్వహించారు. స్పందించిన ప్రభుత్వం సక్రమ విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకుంటి. రైతులు ఇప్పుడిప్పుడే తేరుకుంటున్న సమయంలో వ్యవసాయానికి విద్యుత్ సరఫరాలో అప్ అండ్ డౌన్ సమస్య ఏర్పడింది. విద్యుత్ సరఫరాలో హెచ్చుతగ్గులు చోటుచేసుకోవడంతో విద్యుత్ మోటార్లు కాలిపోయి రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. 5 హెచ్‌పి విద్యుత్ మోటార్లను రూ. 35 వేల నుండి 40 వేలు చెల్లించి కొనుగోలు చేసుకున్నారు. లో, హైవోల్టేజి కారణంగా కాలిపోతుండడంతో వేల రూపాయలు వెచ్చించి మరమ్మత్తులు చేయించుకోవాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ట్రాన్స్‌కో అధికారులకు విన్నవించినప్పటికీ ఫలితం లేకుండా పోతుందని తద్వారా తమపై ఆర్థిక భారం పడుతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. విద్యుత్ వస్తూ పోతూ ఉండడం, మోటార్లు కాలిపోవడానికి మరో కారణంగా చెప్పవచ్చు. విద్యుత్ సిబ్బంది ఫీడర్స్ వారీగా విద్యుత్‌ను ఆన్ చేయకుండా ఒకేసారి ఆన్ చేయడంతో సరఫరాలో అప్ అండ్ డౌన్ సమస్య ఏర్పడుతున్న ఫలితంగా మోటార్లు కాలిపోతున్నాయని రైతులు వాపోతున్నారు. ముఖ్యంగా వ్యవసాయ బావులు, బోర్ల కింద వరి సాగు చేసిన రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైంది. ఇదిలా ఉండగా గ్రామాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు కూడా లో, హైవోల్టేజి కారణంగా కాలిపోతున్నాయి. రైతుల సహకారంతో విద్యుత్ సిబ్బంది కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లను రిపేరింగ్ సెంటర్స్‌కు తరలిస్తున్నారు. సహకరించకపోతే వరి పైర్లు ఎండిపోతాయని ఆందోళన చెందుతున్న రైతులు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందిస్తున్నారు. గతంలో ట్రాన్స్‌ఫార్మర్లకు, మోటార్లకు కెపాసిటర్లను ఏర్పాటు చేశారు. వీటి ఏర్పాటుతో విద్యుత్ సరఫరాలో అప్ అండ్ డౌన్ అయినప్పటికీ మోటార్లు కాలకుండా ఉపయోగపడేవి. ప్రస్తుతం కెపాసిటర్లను ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడంతో విద్యుత్ సరఫరాలో సమస్యలు ఏర్పడుతున్నాయని పలువురు రైతులు అంటున్నారు. ఫిబ్రవరి మాసంలోనే వ్యవసాయ రంగానికి ఇచ్చే విద్యుత్ సరఫరాలో సమస్యలు ఏర్పడితే మార్చి, ఏప్రిల్ మాసాలను తలుచుకుని రైతులు ఆందోళన చెందుతున్నారు. బోర్లు, బావుల కింద సాగు చేసిన వరి పైర్ల పరిస్థితి ఎలా ఉంటుందోనని ఆందోళన చెందుతున్నారు. పరిస్థితి ఇదే విధంగా కొనసాగితే వరి పైర్లు ఎండిపోక తప్పదంటున్నారు. రైతులు ఇటీవల కాలంలో శ్రమను తగ్గించుకునేందుకు గాను ఆటోమేటిక్ స్టార్టర్లను ఏర్పాటు చేశారు. పొద్దస్తమానం పొలాల వద్ద కావలా లేకుండా ఉండేందుకు శ్రమను తగ్గించుకునేందుకు గాను ఆటోమేటిక్ స్టార్టర్లను ఏర్పాటు చేయగా ట్రాన్స్‌కో అధికారులు తొలగించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నీరు వృధా కావడంతో పాటు తాగు, సాగు నీటి సమస్య ఏర్పడుతుందనే ఉద్దేశ్యంతో ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగిస్తుండడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నష్టం వాటిల్లకుండా అధికారులు చూడాలని రైతులు కోరుతున్నారు. లో, హైవోల్టేజ్ సమస్యను నివారించాలని, మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోకుండా కెపాసిటర్లను ఏర్పాటు చేయాలని, ప్రస్తుతం ఏర్పాటు చేసిన ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగించవద్దని రైతులు కోరుతున్నారు.

**కెపాసిటర్లను ఏర్పాటు చేయాలి: ఎం. నర్సింహరావు, రైతు**

లోవోల్టేజి కారణంగా ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ మోటార్లు కాలిపోతున్నందున కెపాసిటర్లను ఏర్పాటు చేయాలి. ప్రభుత్వమే గతంలో కెపాసిటర్లను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం కెపాసిటర్లను తీసివేయడంతో సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. తద్వారా వరి పైర్లు ఎండిపోయి రైతులు నష్టపోతున్నారు. ఫీడర్స్ వారీగా సమయాన్ని నిర్ణయించి విద్యుత్ సరఫరా చేయాలి. ఒకేసారి ఫీడర్స్ అన్నీ ఆన్‌చేస్తే విద్యుత్ సరఫరాలో అప్ అండ్ డౌన్ సమస్య ఏర్పడుతుంది. ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగించకుండా రైతులను ఆదుకోవాలి.

# నెరవేరని సర్కారు హామీ

(మొదటి పేజీ తరువాయి..)

చేయనున్నట్లు ప్రభుత్వం హామీ ఇచ్చింది. అందుకు అనుగుణంగా వ్యవసాయ శాఖ అధికారులు రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జిల్లాలో 30,167 మంది రైతులకు నూతనంగా రైతు బంధు నిధులు జమ కావాల్సి ఉంది. ఇందుకు గాను ప్రభుత్వం నుండి సుమారుగా 14 కోట్లు రైతుల ఖాతాల్లో జమ కావాల్సి ఉంది. ఇదిలా ఉండగా యాదాద్రి జిల్లాలో 2,61,052 మంది రైతులకు సుమారుగా రూ.300ల కోట్లను రైతు బంధు పథకం కింద రైతుల ఖాతాల్లో జమ చేయాల్సి ఉంది. వాస్తవంగా పాస్ పుస్తకాలు పొందిన రైతులకు గూండాల మండలంలో నేటికి రూ.80లక్షల పై చిలుకు నిధులు రైతుల ఖాతాలో జమ చేయాల్సి ఉంది. ఇదే పరిస్థితి జిల్లాలో వేలాదిమంది రైతులకు రైతు బంధు నిధులు పాతవారికే జమ చేయాల్సి ఉంది. అలాగే నూతనంగా పట్టా పాసుపుస్తకాలు పొంది రైతు బంధు పథకం కింద ఆర్థిక సహాయం పొందడానికి ధరఖాస్తులు చేసుకున్న ఏ ఒక్క రైతుకు రైతు బంధు నిధులు అందలేదు. ఫలితంగా ప్రభుత్వం ఇచ్చిన హామీ నేటికి నెరవేరకపోవడంతో సదరు వ్యవసాయ రైతాంగం ప్రభుత్వ ప్రకటన కోసం నిరీక్షణలు చేస్తున్నారు. కొత్తవారికి రైతు బంధు నిధులు అందుతాయా .. లేవా అనే అంశంపై అధికారులు సైతం సరైన సమాధానం చెప్పలేక దాటవేస్తున్నారు. ఫలితంగా నిత్యం అనేకమంది రైతులు తమ ఖాతాలలో రైతు బంధు నిధులు జమ కాలేదని, మండల పరిధిలోని వ్యవసాయ శాఖ అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గతంలో రైతు బంధు పథకం కింద ఆర్థిక సహాయం పొందిన రైతులందరికి సకాలంలో డబ్బులు జమ చేసి నూతనంగా పట్టదారు పాస్ పుస్తకాలను పొందిన రైతులందరికి ఏ మేరకు రైతు బంధు నిధులు జమ చేస్తారో వేచి చూడాల్సింది.


# దేశం చూపు కెసిఆర్ వైపు

(మొదటి పేజీ తరువాయి..)

స్పష్టం చేశారు. బుధవారం పట్టణంలో ఓ ప్రైవేట్ కార్యక్రమానికి హాజరైన అనంతరం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోదాడ, మిర్యాలగూడ ఎమ్మెల్యేలు బొల్లం మల్లయ్యయాదవ్, నలమోతు భాస్కర్‌రావులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, రైతుబంధు, రైతుబీమా ఇతర పథకాలతో అన్నదాతలను ఆదుకుంటుందన్నారు. అన్నదాతలకు సాగునీరు సమృద్ధిగా అందిస్తున్నందున దేశవ్యాప్తంగా రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలు ముఖ్యమంత్రి కెసిఆర్ వైపు చూస్తున్నారన్నారు. రాజకీయ పార్టీల్లోని కొందరు రాజకీయ వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార, ప్రతిపక్షాలు సద్విమర్శలు చేసుకోవాలని, అలా కాకుండా వ్యక్తిగత విమర్శలతో పాటు వినకూడని భాషను ఉపయోగించడం మంచిది కాదని సూచించారు. తెలంగాణ రాష్ట్రం శాంతిభద్రతల్లో దేశంలో నెంబర్‌వన్‌గా ఉందని అందుకే అంతర్జాతీయ స్థాయిలో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు హైదరాబాద్‌కు వస్తున్నారని పేర్కొన్నారు. పరిశ్రమలకు అవసరమైన మౌళిక వసతులు, అనుమతులు సులభతరంగా లభిస్తుండడంతో పెట్టుబడులు పెట్టేందుకు పోటీపడుతున్న విషయాన్ని గుర్తు చేశారు. హైదరాబాద్‌లో ఐటీ రంగం, పరిశ్రమలు రావడం వెనుక మంత్రి కెటిఆర్ కృషి ఎనలేనిదని పేర్కొన్నారు.

## ఉత్సాహభరితంగా రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు


మేళ్ళచెరువు ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభు లింగేశ్వర స్వామివారి ఆలయం ఆవరణలో బుధవారం రాష్ట్రస్థాయి ఫ్లో కబడ్డీ పోటీలు ఉత్సాహభ రితంగా కొనసాగుతున్నాయి. ఈస్ట్ గోదావరి జట్టు, వైజాగ్ జట్టు మధ్యలో ఆట ఉత్కంఠభరితంగా కొనసాగుతున్నది. ఈ కార్య క్రమంలో కబడ్డీ పోటీల నిర్వాహకులు సాముల వెంకటరెడ్డి, మెద్రిమేకల బసవయ్య, బత్తుల బాలస్వామి, త్రిపురనేని కలా ్యణచక్రవర్తి, దోదిపర్తి అశోక్, పసుపులేటి బాలకృష్ణ సాతులూరి సురేష్ చౌదరి, షేక్ ఇమ్రాన్, వడ్డె గోపి, త్రిపురనేని శ్రీకాంత్, ఫ్రెండ్స్ యూత్ క్లబ్‌సభ్యులు, భారీ స్థాయిలో క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## ఉత్కంఠభరితంగా జాతీయ స్థాయి ఎద్దుల పందెములు

మేళ్ళచెరువు ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభు లింగేశ్వరస్వామివారి ఆలయ ఆవరణలో బుధవారం జాతీయ స్థాయి ఎద్దుల పందెములు ఉత్కంఠ భరితంగా కొనసాగుతున్నాయి. ప్రొద్దుటూరు మండలం కల్లూరు గ్రామానికి చెందిన పెరుమాళ్ల శివకృష్ణయాదవ్ ఎద్దులకు, ప్రకాశం జిల్లా కాటంవారిపల్లె గ్రామానికి చెందిన కాటం పెద్దిరెడ్డి ఎద్దులు ప్రథమ, ద్వితీయ బహుమతులను గెలుపొందాయి. ఇంకా అనేక సైజుల ఎద్దుల పందేలు హోరాహోరీగా కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమాలలో పందిళ్లపల్లి శంకరరెడ్డి, వర్రా వెంకటరెడ్డితోపాటు ఎద్దుల పందెములు, కమిటీల నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు, భారీ సంఖ్యలో రైతులు, వ్యవసాయదారులు, అనేక గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## విశేష పూజాక్రతువులు

(మొదటి పేజీ తరువాయి..)

అనంతరం పాంచరాత్ర ఆగమన శాస్త్ర ప్రకారం అగ్ని ప్రతిష్ఠ, ధ్వజారోహం కార్యక్రమాలను ఉదయం గావించారు. సాయంత్రి భేరీ పూజ, దేవతాహ్వానం, హవనం ఇత్యాది కార్యక్రమాలను శాస్త్రోక్తంగా జరిపారు. ఆలయ ప్రధాన అర్చకులు నల్లంతీగల్ లక్ష్మీనరసింహచార్యులు, ఇతర అర్చక బృందం వేద పారాయణికులు కార్యక్రమాలను జరపగా ఈవో గీత, ఛైర్మన్ నరసింహమూర్తి, డిఇఇ దోర్నల భాస్కరశర్మ, ఏఈఈ గజ్వేల్ రమేష్‌బాబు, రామ్మోహన్, ఇతర అధికారులు, ఉద్యోగులు, భక్తులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం కొండ కింద కళ్యాణకట్ట వద్ద కొం డపైన బస్టాండ్ వద్ద డాక్టర్ వంశీకృష్ణలు ఉచిత వైద్యం శిబిరం నిర్వహించారు.

## రాష్ట్రంలో అన్ని విధాలా అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి..)

హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని, రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని శ్రీస్వయంభు శివపార్వతులను ప్రార్థించుకున్నానని అన్నారు. కెసిఆర్ పాలనలో రాష్ట్రంలోని అన్ని గ్రామాలు గొప్పగా అభివృద్ధి చెందుతున్నాయని, దేవాలయాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. శ్రీస్వయంభు శివలింగముయొక్క విశిష్టతను తెలుసుకున్నారు. శత చండీ మహాయాగంలో పాల్గొన్నారు. ఆలయమర్యాదలతో వేదపండితులు ఆశీర్వదించి సత్కరించి తీర్థప్రసాదములు అందజేశారు. తదుపరి జాతీయస్థాయి ఎద్దుల పందెములను, రైతులను సంబరాలను, రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. ఆలయ అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాలలో సర్పంచ్ పందిళ్ల పల్లి శంకరరెడ్డి, ఛైర్మన్ వర్రా వెంకటరెడ్డి, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ మహేంద్రకుమార్, గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక వెంకటేశ్వరశర్మ, రాధా కృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, భానుకిర ణ్‌శర్మ, సైదిరెడ్డి, కొండారెడ్డి, నర్సింహారెడ్డి, మారం వం శీకృష్ణతోపాటు అధికారులు, ప్రజాప్రతినిధులు, ధర్మకర్తలు, జాతర కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై సమీక్ష

(మొదటి పేజీ తరువాయి..)

సామాజిక తనిఖీల ఆడిట్ పేరాలు, స్త్రీనిధి రుణాల రికవరీపై రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ సెక్రటరీ సందీప్ కుమార్, సుల్తానియా హైదరాబాద్ నుండి అన్ని జిల్లా కలెక్టర్లు, డిఆర్‌డిఓలతో సామాజిక తనిఖీ, అదేవిధంగా స్త్రీనిధి రుణాల రికవరీపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా జిల్లాలో సామాజిక తనిఖీల సందర్భంగా సమర్పించిన ఆడిట్ ఫారాలకు సంబంధించిన పూర్తి ఆధారాలు సమర్పించాలని, ఆడిట్ పేరాలకు సంబంధించిన సరైన నిర్ణయం తీసుకొని నిబంధనలననుసరించి క్లోజ్ చేయాలని కోరారు. స్త్రీనిధి కింద రికవరీ చేసే రుణాల శాతాన్ని పెంచాలని చెప్పారు. రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖా కమీషనర్ హనుమంతరావు రాష్ట్ర స్థాయి నుండి ఈవిసిలో పాల్గొనగా, జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి కాళిందిని తదితరులు పాల్గొన్నారు.

**ఉపాధి హామీ పనులపై సమీక్ష...**

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా అన్ని జి.పి.లలో పనులు గుర్తించి కూలీలకు పనులు కల్పించాలని కలెక్టర్ కోరారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిని కాళిందినితో కలిసి ఏ.పి.ఓలతో సమావేశం నిర్వహించారు. లేబర్ డిమాండ్‌కు అనుగుణంగా ఉపాధి హామీ కింద పనులు గుర్తించాలని అన్నారు. పనులు తక్కువ జరిగిన గ్రామాలలో ఎంపిడిఓలు, ఏపిఓలు, ఎంపిఓలు, ఈసీలు సమావేశాలు జరిపి అవగాహన కలిగించాలని అన్నారు. వాచన అండ్ వార్డ్‌తో పాటు రూ. 257 వచ్చేలా పనిపై అవగాహన కలిగించాలని అన్నారు.

## మాధవరం పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

మునగాల, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

మండల పరిధిలోని మాధవరం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలను బుధవారం జిల్లా కలెక్టర్ వెంకట్రావ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం ఐదవ తరగతి విద్యార్థుల తరగతి గదిలోకి వెళ్లి సులభ పద్ధతిలో విద్యార్థులు విద్యనభ్యసించాలని పలు సూచనలందించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యను నేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. మన ఊరు - మన బడిలో భాగంగా నిర్మిస్తున్న పాఠశాలలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయులు నవీన్‌రెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

# నిజాం నిరంకుశ పాలనను తలపిస్తున్న కేసీఆర్ పాలన

**-పడాల శ్రీనివాస్**

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలంలోని రఘునాధ్‌పూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టా ప్రజా గోస, బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్‌కి ముఖ్యఅతిధిగా హాజరైన రాష్ట్ర నాయకులు, ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పడాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత పెరిగి బెల్లుషాపులు, వైన్స్, లిక్కర్ మార్టులు తప్ప ప్రజలకు వేరే ఎది అందుబాటులో లేదు అన్నారు. ఎన్ని గ్రామాలలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఎన్ని వేశారో చెప్పాలని ప్రశ్నించారు. విద్య, వైద్యం దూరం చేసిన ప్రభుత్వం దూరం చేసిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది కేసీఆర్ ప్రభుత్వం అని అన్నారు. మండలంలోని ఎన్ని గ్రామాలలో దళిత బంధు పథకం అమలు చేశారో ఆలేరు శాసనసభ్యురాలు సమాధానం చెప్పాలని అన్నారు. రఘునాధపురం గ్రామానికి రోడ్ లేదు అది ఎలక్షన్ వచ్చినప్పుడల్ల



వెస్త అని అంటూ ఇంకా ఎందుకు వేయట్లే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, బూతు అధ్యక్షులు, మండల వివిధ మోర్చాలా అధ్యక్ష కార్యదర్శులు, మండల నాయకులు, బూతు అధ్యక్షులు, మండల వివిధ మోర్చాలా అధ్యక్ష, కార్యదర్శులు, మండల నాయకులు, జిల్లా నాయకులు, రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు, యువకులు, అభిమానులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రజాగోస బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్ రఘునాధపురం గ్రామంలో బూత్ నెంబర్ 116,117,118,119 బూతుల శక్తికేంద్రం ఇంచార్జ్ గుజ్జ రామచంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా బీజేపీ రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు ఉట్కూరు అశోక్ గౌడ్, కానుగంటి శ్రీనివాస రెడ్డి, కాయితీ బాలిరెడ్డి, మండల ఓబీసీ మోర్చ అధ్యక్షులు గుర్రం, విద్యసాగర్, మైఆనర్టీ మండల అధ్యక్షులు ఎండి.రహిమత్, గ్రామశాఖ అధ్యక్షులు కటకం నగేష్, బూత్ అధ్యక్షులు బురెలా శ్రీనివాస్, గొర్రెంకాల పాండు, బరిగే కృష్ణ, తుమ్మాలి వెంకటేష్, బీమనపల్లి రమేష్, గొట్టపాముల శ్రీనివాస్, మారక నరేందర్, భోగ సత్య నారాయణ, భోగ పాండు, బాలరాజు, పెండం బాలకిషన్, మంగపల్లి ఉమేష్, మంగపల్లి వెంకటేష్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దర్జీ కుటుంబానికి సహాయం అందించిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్

నకిరేకల్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:



నకిరేకల్ వీటి కాలనీలో అద్దెకి నివాసం ఉంటున్న గోపాల్ దర్జీ కుటుంబం 6 నెలల క్రితం బతుకమ్మ రోజు పూల కోసం వెళ్లి వంతెన నుండి ప్రమాదవశాత్తు కింద పడటంతో 4చోట్ల కాళ్ళు మరియు చేతులు విరిగి పూర్తిగా మంచానికే పరిమితం అయ్యారు. నిరుపేద కుటుంబం భార్య ధనమ్మ అనారోగ్యం దృష్టా ఏమి పని చేయలేని స్థితి. ఈ నిరుపేద కుటుంబంకి లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ వారు రెండు నెలలకి సరిపడు నిత్యావసరాలు, 50కేజీల బియ్యం, మందులకు రూ. 3000 ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మదేవర నరేష్, గుండ్ల సైదులు, మంటిపల్లి కృష్ణప్రసాద్, పాల్గన్నారు. వారు లిటిల్ సోల్జర్స్ ఫౌండేసన్‌కి ధన్యవాదాలు తెలిపారు.

## నకిరేకల్ మండలంలోని అన్ని గ్రామాలలో కోతుల బెడదను నివారణ చేయాలి

నకిరేకల్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:

సిపిఎం మండల కమిటి సమావేశము కామ్రేడ్ మర్రి వెంకటయ్య అధ్యక్షతన ఏర్పాటు చేయనైనది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో రైతులు కోతులతో నాన్న ఇబ్బందులకు గురి అవుతున్నారు. రైతులు పండించే ప్రత్తి పంటను, వరిపోలాలు పండ్ల తోటలు కూరగాయల తోటలను భీభత్సంగా తీవ్ర నష్టం చేయుచున్నాయి.మనుషులు మీద కోతులు ఎగబడి కరుస్తున్నాయి. రైతులు భయబ్రాంతులకు గురి అవుతున్నారు. కావున మండలంలోని అధికారులు స్పందించి రైతులకు పంట నష్టం కాకుండా కోతుల బెడద నుండి రక్షించి అన్ని గ్రామాల రైతులను ఆదుకోవాలని అదేవిధంగా మండలంలోని అన్ని




గ్రామాలలో సాగర్ వాటర్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి రాచకొండ వెంకన్న మరియు పుట్ట సత్తయ్య, లగిశెట్టి శ్రీనివాస్, ఏర్కలి అంజయ్య, అక్కెనపల్లి సైదులు, ఆదిరాలదుర్గరావు మర్రి బక్కయ్య కోటిలింగం, కోటిలింగం, జిల్లా ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత ఆత్మహత్యాయత్నం

దేవకరకొండ ప్రభాతవార్త:

కడుపునొప్పి తాలలేక వివాహిత ఆత్మహత్యాయత్నం చేసుకున్న ఘటన మండల పరిధిలో చింతబావి గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. చింతబావి గ్రామానికి చెందిన లక్ష్మిని అదే గ్రామానికి చెందిన కడారి కొండలతో ఆరేండ్ల కిందట వివాహం జరిగింది. కోంత కాలం తర్వాత వారికి పాప జన్మించింది.. కడారి లక్ష్మికి పాప జన్మించే సమయంలో డాక్టర్లు పెద్ద అపరేషన్ చేశారు. కొద్ది రోజుల తరువాత ఆమేకు కడుపు నొప్పి రావడం మొదలైంది. కడుపులో నోప్పితో భాదపడుతూ ఉండగా భర్త కడారి కొండలు తన భార్యను పలుమార్లు హస్పటల్‌కి తిసుకేళ్ళి అనేక రకాలైన పరిక్షలు చేపించి, ఏన్నో డబ్బులు ఖర్చు చేశారు. అయినా కడుపు నొప్పి తగ్గలేదు. అ భాదను భరించలేక కడారి లక్ష్మి ఈ నెల 8వ తేదిన తన భర్త కొండలు పనులు నిమిత్తం పోలేపల్లి రేస్టారెంట్‌కు వేళ్ళగా అత్తమామలు వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్ళగా ఏవరూ లేని సమయంలో ఇంట్లో పత్తి చేనుకు తేచ్చిన పురుగుల మందును సేవించి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించింది. ఇంటి సమీపంలో ఉన్న వారి బంధువులు మరియు కుటుంబ సభ్యలకు సమాచారం అందించడంతో ఈలోపే కడారి లక్ష్మి ఆపస్మారక స్థితిలోకి వేళ్ళడంతో దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువేళ్ళారు.. పరిస్థితి విషమించచడంతో హైదరాబాద్ లోని ఒక ప్రైవెట్ హస్పిటల్‌కు తరలించారు. ప్రస్తుతం కడారి లక్ష్మి మేరుగైన చికిత్సను అందిస్తున్నారు.

## పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి : జడ్పీటిసి

కట్టంగూర్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



రైతుల కొరకు ప్రభుత్వం ఏర్పాటుచేసే పశు వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటిసి తరాల బలరామ్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ముత్యాలమ్మగూడెంలో గొర్రెలకు,బర్రెలకు నట్టల నివారణ మందుల కార్యక్రమాన్ని జడ్పీటిసి ప్రారంభించారు. ఈసందర్భంగా జడ్పీటిసి బలరామ్ మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న బిఆర్‌ఎస్ ప్రభుత్వం రైతులకు,పెంపకందారుల సంక్షేమమే ధ్యేయంగా పథకాలను ప్రవేశపెడుతుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ బిక్యానాయక్, దుగినవెల్లి ఎంపిటిసి మల్లెబోయిన శ్రీలతకృష్ణ, పశువైద్య సిబ్బంది సైదులు, శివ, సుంకరబోయిన సైదమ్మ, గోపాలమిత్ర చెరుకు శ్రీనివాస్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలే లక్ష్యంగా ముందుకు

కట్టంగూర్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



సేవా కార్యక్రమాలే లక్ష్యంగా ముందుకు వెళ్తానని ఎం.ఎస్.ఆర్.ఫౌండేషన్ వ్యవస్థాపకులు మంగదుడ్ల శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. బుధవారం మండలకేంద్రంలోని అంబేద్కర్‌నగర్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు ఫిబ్రవరి మాసానికి రాగిజావ అందించే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ చిన్నారులకు ప్రతిరోజు రాగిజావను అందించే కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన ఎస్‌ఎంసి కమిటీకి, హెచ్‌ఎం, ఉపాధ్యాయులను అభినందించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచి గద్దపాటి దానయ్య, వనం రాంబాబు, హెచ్‌ఎం నాయిని ఇందిరాదేవి, ఉపాధ్యాయులు ఎస్.రవికుమార్, స్వరూపారాణి, భార్గవి, స్థానికులు మేడి శంకర్, మైనం సైదులు, మేడి వెంకన్న, పేరపాక రవి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌నేతల అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం

డిండి,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



కాంగ్రెస్‌పార్టీ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం అప్ర జాస్వామికమని ఎన్‌ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి పున్న దినేష్ విమర్శించారు. బుధవారం కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు జిల్లా ఎస్పీ ముట్టడికి వెళ్తున్న కాంగ్రెస్‌పార్టీ నాయకులను ముందస్తు అరెస్టులు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా పున్న దినేష్ మాట్లాడుతూ మొన్న వరంగల్ పట్టణంలో యువజన కాంగ్రెస్ నాయకులు తోట పవన్ పైన బిఆర్‌ఎస్ పార్టీ గుండాలు హత్యాయత్నం చేసి తీవ్రంగా గాయపర్చుడాన్ని తీవ్రంగా ఖండిం చారు. తెలంగాణలో బిఆర్‌ఎస్ దౌర్జన్యం,దాడులు రోజురోజుకు మితిమీరి పోతున్నాయన్నారు. అరెస్టు అయిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మూడవత్ భీముడునాయక్, జైపాల్‌నాయక్, మూడవత్ మల్లేష్‌నాయక్, సతీష్‌నాయక్, బలుమురి సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం కబ్రాస్తాకు 10 లక్షలు మంజూరు పట్ల హర్షం

డిండి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

డిండి మండలంలోని దాసరి నెమలిపూర్ గ్రామ ముస్లిం మైనార్టీలకు సంబంధించిన కబ్రాస్తా నిర్మాణానికి దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అభివృద్ధి నిధుల నుండి 10 లక్షల రూపాయలు మంజూరు చేయడంపై బుధవారం డిండి మండల కోఆప్షన్ సబ్యులు మహ్మద్ జహంగీర్ ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా కబ్రస్తాకు వసతులు లేకపోవడంతో ముస్లింలకు సంబంధించి అంత్యక్రియలకు ఇబ్బందులు ఏర్పడుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే రవీంద్రకుమార్ చొరవ చూపి 10 లక్షల రూపాయలు కేటాయించడం పట్ల దాసరి నెమిలిపూర్ గ్రామ ముస్లిం, మైనారిటీల పక్షాన ఎమ్మెల్యేకు జహంగీర్ ధన్యవాదాలు తెలిపారు.

## కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కట్టంగూర్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని బిజెపి మండలపార్టీ ప్రధాన కార్యదర్శి కారంపూడి సాయికుమార్ పేర్కొన్నారు. బుధవారం ఆయన మండలంలోని పామన్‌గుండ్లలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్‌భారత్ పథకం నమోదు కేంద్రాన్ని సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిరంతరం దేశ ప్రజలకోసం పనిచేసే వ్యక్తి నరేంద్రమోదీ అని పేర్కొన్నారు.



# ముగిసిన నాగులపహాడ్ శివరాత్రి ఉత్సవాలు

పెన్‌పహాడ్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:



మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామంలో ప్రసిద్ధ శ్రీ త్రికుటేశ్వర ఆలయం వద్ద శివరాత్రి జాతర ఉత్సవాల్లో భాగంగా శివపార్వతుల విగ్రహాల ఊరేగింపును ఉత్సవ కమిటీ చైర్మన్ సంకరమద్ది నిరంజన్‌రెడ్డి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జాతర ఉత్సవాలు మంగళవారం రాత్రితో ముగిశాయి జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ, కోలాటాల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. కాగా కబడ్డీ మొదటి బహుమతి నూతనకల్, రెండవ బహుమతి నడిగూడెం, మూడవ బహుమతి కల్లూరు, నాల్గవ బహుమతి నాగులపహాడ్, ఐదవ బహుమతి సిరికొండ కోలాటం మొదటి బహుమతి చందులాల్ తండా, రెండవ బహుమతి దోసవహాడ్, మూడవ బహుమతి పొట్లపహాడ్, నాల్గవ బహుమతి బెజ్జికల్, మహిళా కబడ్డీ మొదటి బహుమతి సింగారెడ్డిపాలెం గురుకుల, రెండవ బహుమతి నల్గొండ, మూడవ బహుమతి నాగుల పహాడ్, ఐదవ బహుమతి అనాజీపురం మోడల్ స్కూల్ విద్యార్థులు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాయిలి లక్ష్మీ శ్రీనివాస్, ఉత్సవ కమిటీ చైర్మన్ సంకరమద్ది నిరంజన్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దొంగరి యుగేందర్, కొండ జానకిరాములు, కమిటీ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ బావుల స్టార్టర్‌ల తొలగింపును రైతులు అడ్డుకోవాలి: సంకినేని

ఆత్మకూర్‌ఎస్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:



వ్యవసాయానికి 24 గంటల కరెంట్ ఇస్తామని అసెంబ్లీలో చెప్పిన ప్రభుత్వం పది గంటలు కూడా ఇవ్వడం లేదని, రైతులు వాడుతున్న ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగించి రైతులను కష్టాలపాలు చేయాలని చూస్తుందని, స్టార్టర్లు తొలగించడానికి వచ్చే అధికారులను అడ్డుకోవాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆటోమెటిక్ స్టార్టర్‌లను తొలగిస్తే రైతులు పనులను వదులుకోని బావుల వద్దనే కూర్చోవాలని అన్నారు. స్టార్టర్‌ల తొలగింపు ప్రక్రియను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని, లేకుంటే బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు పందిరి రామిరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ ఎండి అస్లాం గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, చందు, మల్లయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని అలమర్చుకోవాలి : మహతి గురూజీ

ఆలేరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:



ప్రతి ఒక్కరు భక్తిభావాన్ని అలమర్చుకోవాలని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, మహతి గురూజీ లు అన్నారు. బుధవారం ఆలేరు మండల కేంద్రంలో మంతపురి గ్రామంలో శ్రీ నవకమల సాయి సాక్షత్కరా శ్రీ లీలా వైభవాయామ్ శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే ఈ సందర్భంగా మాట్లాడారు. అనంతరం గురూజీ మాట్లాడుతూ బారతదేశం లోనే ఏకైక అద్భుత దేవాలయం అని, శ్రీ కర సంకటహర గణపతి ఏక వంశీతి 21 ముఖాలతో, సంకమల సాయినాదుడు, శ్రీ ఏకాదశ రుద్ర ఆంజనేయస్వామి, సీతా రామచంద్రస్వామి ఆలయం , శ్రీ ఐశ్వర్యాంబిక, శ్రీ హహిత్ ఐశ్వశ్వరా స్వామి ఆలయం, శ్రీవల్లి దేవసేన సహిత షణ్మేశ్వర స్వామి, రమాహిత సత్యనారాయణ స్వామి, తదితర ఆలయాను నిర్మిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఇంచార్జి సర్పంచ్ లావణ్య, కందుల శంకర్, పెరవు సిద్దులు, చిన్న మల్లయ్య, రాజు, రమేష్, గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మండలానికి ఎఫ్‌ఎల్‌ఎన్ రాష్ట్ర మానిటరింగ్ టీం సభ్యులు పర్యవేక్షణ

పెన్‌పహాడ్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:



మండలంలోని సీతారాంపురం ప్రాథమిక పాఠశాల, గూడెపుకుంట తండా, జల్మాల్ కుంట తండా ప్రాథమిక పాఠశాలలను సందర్శించి తొలిమెట్లు కార్యక్రమాన్ని ఎఫ్‌ఎల్‌ఎన్ రాష్ట్ర మానిటరింగ్ సభ్యులు బుధవారం పరిశీలించారు. విద్యార్థుల యొక్క సామర్థ్యాలను వారినే అడిగి తెలుసుకున్నారు. తరగతి గది బోధన ఎలా ఉంది, సోపానాలు అమలు జరుగుతున్న తీరు, టీఎల్‌ఎం ఉపయోగించే తీరు, తెలుగు, ఆంగ్లము, గణితము సబ్జెక్టులతో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ఇంకా కొంత మెరుగైన తరగతి గది బోదన జరగాలని విద్యార్థులందరూ కనీస సామర్థ్యాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ సూచలన్నీ పాటించి మండలంలోని పదవ తరగతి విద్యార్థులు అందరూ మంచి పలితాలు సాధించే విదంగా కృషి చేయాలని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులకు తెలియజేశారు.

## అర్హులైన ప్రతి గీత కార్మికునికి సభ్యత్వం ఇవ్వాలి

పెన్‌పహాడ్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:



అర్హులైన ప్రతి గీత కార్మికునికి ప్రభుత్వం సభ్యత్వం ఇవ్వాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మడ్డి అంజిబాబు అన్నారు. మండలంలోని దూపహాడ్ గ్రామంలో గీత పారిశ్రామిక సహకార సంఘంలో కొత్తగా తాటిచెట్లు ఎక్కుతున్న 30 మంది గీత కార్మికులకు కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎక్సైజ్ ఎస్ఐ పి. కుమారస్వామి తాటి టాకింగ్ టెస్ట్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాటి చెట్లు ఎక్కుతున్న గీత కార్మికులందరికీ సభ్యత్వం గుర్తింపు కార్డు తప్పనిసరిగా ఉండాలని, గుర్తింపు కార్డు ద్వారానే ప్రభుత్వం గీత కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తిస్తాయని అన్నారు. ఎక్సైజ్ ఎస్ఐ కుమారస్వామి మాట్లాడుతూ గీత వృత్తి చాలా ప్రమాదకరమైనదని గీత కార్మికులు చాలా జాగ్రత్తలో తాటిచెట్లు ఎక్కాలని సూచించారు.

## ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ

పెన్‌పహాడ్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:



మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో నూతనంగా నిర్మాణం జరుగుతున్న శ్రీ సీతారామచంద్రస్వామి, శ్రీ దుర్గా మల్లేశ్వరి, శ్రీ శివాలయం దేవా లయాల ఎదుట శ్రీ అభయాంజనేయ స్వామి 27 అడుగుల బారీ విగ్రహమ ప్రతిష్టాపనకు సర్పంచి బిట్టు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వేద పండి తులు వాసు దేవాచార్యులు శిష్య బృందం వేదమంత్రాలతో శిలా వేసి గ్రామ ప్రజలతో బంగారం పగడం ముత్యంతో కూడిన నవధాన్యాలు వేసి భూమి పూజను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిట్టు నాగేశ్వర రావు మాట్లాడుతూ గ్రామంలో నిర్మాణం జరుగుతున్న దేవాలయాలు జూన్ 7వ తారీఖున ప్రారంభించడానికి వేద పండితులచే ముహూర్తం ఖరారు చేయడం జరిగిందని అన్నారు. గ్రామ ప్రజలందరికీ అభయాంజనేయ ఆశీస్సులు కలగాలని ప్రతి కుటుంబాన్ని చల్లగా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్త మండలి వారు పాల్గొన్నారు.

## గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ ధ్యేయం: ఎంపీపీ రేణుక

అర్వపల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:



గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీ నర్సయ్య యాదవ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని రామన్నగూడ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాదిహామీ పథకం కింద మంజూరైన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఉపేందర్, సర్పంచ్ రమావత్ పీరమ్మ, ఉపసర్పంచ్ వాక సుధాకర్, బీఆర్ఎస్ నాయకులు రమావత్ బీముడు, పూల సైదులు, వనం శేఖర్, అప్పరబోయిన శేఖర్, తవిటి సైదులు, కాంచని నాగరాజు, గ్రామ ప్రజలు తదతరులు పాల్గొన్నారు.

## సీఐ మన్మోహన్‌ని సన్మానించిన పూర్వ విద్యార్థులు

అర్వపల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:



జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఎల్బీనగర్ సీసీఎస్ సీఐగా పనిచేస్తున్న ఎల్లంల మన్మోహన్ ఇటీవల మధ్యప్రదేశ్ భూపాల్‌లో జరిగిన 66వ ఆలిండియా పోలీస్ డ్యూటీ మీట్‌లా పరీక్షలో గోల్డ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా తనతో చదువుకున్న 96/97 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు, స్నేహితులు ఆయనని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ పీఈటీ ఎల్లంల కొమిరెల్లి, పులిచెర్ల మధు, స్నేహితులు, పూర్వ విద్యార్థులు బొల్లం లింగరాజు, మాదగాని వెంకటేశ్వర్లు, ఆకుల రాజేందర్, లింగయ్య, సైదులు, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## నట్టల నివారణ మందులను సద్వినియోగం చేసుకోవాలి

నూతనకల్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం మేకలకు, గొర్రెలకు ఉచితంగా అందించే నట్టల మందులను గొర్రెల మేకల కాపరాదారులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ తీగల కరుణాశ్రీ గిరిధర్‌రెడ్డి, ఎంపీటీసీ పన్నాల రామమల్లారెడ్డి సూచించారు. బుధవారం మండల కేంద్రంలో నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారభించి మాట్లాడారు. క్రమంలో మండల పశువైద్య అధికారి డాక్టర్ రవికుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా గోవిందమాంబ వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణం

నిడమనూరు, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గోవిందమాంబ జగద్గురు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కళ్యాణం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా స్వామి వారి ఉత్సవ విగ్రహాలకు పంచామృతాలతో అభిషేక కార్యక్రమాలు నిర్వహించి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కళ్యాణ మండపంలో వేద పండితులు కళ్యాణతంతు నిర్వహించారు. నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆలయంలో మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ విరిగినేని అంజయ్య, ఎంపిపి బొల్లం జయయమ్మ, తాటి సత్యపాల్, రామలింగయ్య, బొల్లం రవి, సత్య నారాయణ రెడ్డి, విశ్వనాధుల రమేష్, ఆలయ కమిటీ చైర్మన్ కొండోజు కృష్ణమాచారి, ప్రధాన కార్యదర్శి తుడిమెల్ల సైదాచారి, కోశాధికారి పావనగుండ్ల శంకరాచారి, ఉపాధ్యక్షులు నారాబత్తుల మాధవాచారి, ముక్కరోజు బ్రహ్మాచారి, కొండోజు లక్ష్మణాచారి, కన్నెగంటి లింగాచారి, నారాబత్తుల వెంకటాచారి, కొండోజు ఫణభూషణాచారి, విశ్వనాధుల బ్రహ్మ చారి, అనుముల నరసింహాచారి, బైరోజు రవీంద్రచారి, రాగోజు శ్రీనివాసచారి, ఆడెపు అంజయ్యాచారి, తుడిమెళ్ల వెంకటాచారి, శ్రీపాద వెంకటరామాచారి, ముక్కరోజు జ్ఞానేశ్వరచారి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ కస్తూరి ఫౌండేషన్ లక్ష్యం

మునుగోడు, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలలను ఆదుకోవడంతో పాటు పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడం కస్తూరి ఫౌండేషన్ లక్ష్యమని కస్తూరి ఫౌండేషన్ సభ్యులు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని వెల్మకన్నె, కిష్టాపురం, ఊకొండి, చండూరు మండలంలోని బోడంగిపర్తి గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కెజిబివిల్లో చదివే పదవ తరగతి విద్యార్థులకు రాబోయే వార్షిక పరీక్షల దృష్ట్యా కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ సహకారంతో రూపొందించిన స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద విద్యార్థుల కోసమే కస్తూరి ఫౌండేషన్ పనిచేస్తుందన్నారు. ఫౌండేషన్ సహకారంతో ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రంలోని కొన్ని వందల ప్రభుత్వ పాఠశాలలను మరమ్మత్తులు చేసి మౌళిక వసతులు కల్పించడం జరిగిందన్నారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని రాబోయే వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని అదే మా కస్తూరి ఫౌండేషన్ లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మహేష్, కంచర్ల రామకృష్ణ, పిన్నింటి నరేందర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నారమ్మగూడెంలో ఉచిత పశు వైద్య శిబిరం

నిడమనూరు, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



మండల పరిధిలోని నారమ్మగూడెంలో బుధవారం పశు వైద్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు పోషకులు, పెంపకందారులు, రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసే పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బొల్లం జయమ్మ, డిసిసిబి డైరెక్టర్ విరిగినేని అంజయ్య, మాజీ ఎంపిపి చేకూరి హనుమంతరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు తాటి సత్యపాల్, నాయకులు బొల్లం రవి, మార్కెట్ వైస్ చైర్మన్ మెరుగు రామలింగయ్య, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు యాదయ్య, వైస్ ఎంపిపి బైరెడ్డి వెంకటరెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పొంతటి యుగంధర్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ గడ్డం సత్యనారాయణరెడ్డి, సీనియర్ నాయకులు లెంకల యుగంధర్‌రెడ్డి, వల్లభాపురం సర్పంచ్ రవి, శ్రీనివాసరావు, డాక్టర్ జెడి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ ప్రమాద భీమా మంజూరు పత్రాలు అందజేత

చిట్యాల, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త




మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ కార్యకర్త గుండ్లపల్లి లింగస్వామి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో పార్టీ సభ్యత్వం కింద బుధవారం నకిరేకల్ ఎమ్మెల్యే ప్రమాద భీమా రూ. 2 లక్షలు మంజూరు కాపీ పత్రాలను బుధవారం లింగస్వామి కుటుంబ సభ్యులకు హైద్రాబాద్ తెలంగాణ భవన్‌లో అందజేసినట్లు వార్డు కౌన్సిలర్ సిలివేరు మౌనిక శేఖర్ తెలిపారు. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఎంతో మంది నిరుపేద కుటుంబాలను ఆదుకుంటూ వారికి అండగా నిలుస్తున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకటరెడ్డి సహకారంతో వార్డులోని నిరుపేదలకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని ఆమె తెలిపారు.

# నూరు శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలి

చిట్యాల, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను మున్సిపాలిటీ పరిధిలో నూరు శాతం ఇంటి పన్నులు వసూలు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఇంటి పన్ను వసూళ్ల పర్యవేక్షణ ప్రత్యేక అధికారి శ్రీపాద రామేశ్వర్ పేరొ ్కన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బిల్ కలెక్టర్‌లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంటి పన్నులు, నల్లా పన్నులు, షాప్ లైసెన్స్‌లు నూరు శాతం వసూలు చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. బకాయి పన్నులు మార్చి 31 వరకు చెల్లించని యెడల ఇంటి యజమానిపై 2019 మున్సిపల్ చట్టం ప్రకారం చట్టరీత్యా చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కమీషనర్ రామదుర్గారెడ్డి, మేనేజర్ నుజ్హత్ ఫాతిమా, మెప్మా విభాగం ఎడిఎంసి సరిత, జూనియర్ అసిస్టెంట్ వెంకన్న, కార్యాలయ సిబ్బంది, బిల్ కలెక్టర్లు, ఆర్‌పిలు పాల్గొన్నారు.



# పనులు త్వరగా పూర్తి చేయాలి

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ కమీషనర్ డాక్టర్ కెవి రమణాచారి సంబంధిత కాంట్రాక్టర్లు, అధికారులకు సూచించారు. పట్టణంలోని హైద్రాబాద్ రోడ్డులో నిర్మిస్తున్న డ్రైనేజి పనులను ఆయన సిబ్బందితో కలిసి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైనేజి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని, అదే విధంగా కల్వర్టు, లింకు రోడ్లను కూడా వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. అనంతరం గొల్లగూడ సమీపంలో పెద్దబండ వద్ద జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను కూడా పరిశీలించారు. రోడ్డు నిర్మాణ పనుల్లో అడ్డుగా వస్తున్న పైప్‌లైన్లకు ఇబ్బంది రాకుండా చూడాలన్నారు. రోడ్డు నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్, అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఈఈ రాములు, డీఈలు అశోక్, వెంకన్న, ఏసీపీ నాగిరెడ్డి, టిపిఎస్ శివ, జెపివో ఖ్యాదర్, ఎస్ఐ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఏవిరెడ్డి

నాంపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



మండలంలోని పసునూరు గ్రామానికి చెందిన జినుకల రాయన్న సాలమ్మల కుమారుడు వెంకటేష్ ముదిరాజ్ అశ్వినిల వివాహ మహోత్సవాన్ని హాజరైన ఏవిరెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట కోఆప్షన్ సభ్యులు అబ్బాస్, ధనుంజయచారి, త్రివేణి సంగమం సొసైటీ చైర్మన్ ఈద శేఖర్, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు జింకల నగేష్, గండికోట రాజు, మాజీ సర్పంచ్ ఎస్. రాములు, వీరమళ్ల వెంకటయ్యగౌడ్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# న్యూస్ స్కూల్‌లో అంతర్జాతీయ కవలల దినోత్సవం

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



పట్టణంలోని యాటకన్నారెడ్డి కాలనీలో గల న్యూస్ పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ కవలల దినోత్సవాన్ని నిర్వహించారు. పాఠశాలలో నర్సరీ నుండి పదవ తరగతి వరకు ఉన్న కవలలలో పాఠశాల చైర్మన్ గంట్ల అనంతరెడ్డి కేక్ కట్ చేయించి కవలల దినోత్సవాన్ని జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కవలలు రెండు రకాలుగా ఉంటారని, ఒకరిని పోలి మరొకరు ఉండడం, వేరేవ్వరుగా ఉండడం, తల్లిదండ్రులు వారి పేర్ల విషయంలో ఒకే అక్షరంతో ప్రారంభమయ్యే విధంగా చూస్తారని తెలిపారు. కవలలను పోల్చుకోవడం కూడా కష్టమని తెలిపారు. పాఠశాలలో కవలలు ఆది - ఆన్వి, ప్రణీతి - ప్రణవ్, కృతిన్‌రెడ్డి - కుందన్‌రెడ్డి, సాయిభార్గవి - సాయి కీర్తనలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గంట్ల పద్మ, ప్రిన్సిపాల్ అలుగుబెల్లి తిరుమల్‌రెడ్డి, స్పందన, కవిత, ఫాతిమా, పర్వతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విధిగా రిజిస్టర్‌లో నమోదు చేయాలి

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం వచ్చిన ధరఖాస్తులను విధిగా రిజిస్టర్‌లో నమోదు చేయాలని మున్సిపల్ కమీషనర్ కెవి రమణాచారి పేర్కొన్నారు. బుధవారం మిర్యాలగూడ రోడ్డులోని డైట్ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన డబుల్ బెడ్‌రూమ్ ధరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బందితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసు కున్నారు. ధరఖాస్తుదారుడు వచ్చిన వెంటనే పేరును రిజిస్టర్‌లో నమోదు చేసి అనంతరం ధరఖాస్తుదారునికి రశీదు అందించాలని ఆదేశించారు. ధరఖాస్తు దారులు అందించిన ధరఖాసు రిజిస్టర్‌లో నమోదు చేసి నెంబర్, ధరఖాస్తు దారునికి ఇచ్చే రసీదులో నెంబర్ ఒకటే ఉండే విధంగా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## ధరఖాస్తుల విచారణ త్వరగా పూర్తి చేయాలి

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

నల్లగొండ పట్టణంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల ధరఖాస్తుల విచారణను త్వరగా పూర్తి చేయాలని ఆర్డీవో జయచంద్రారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడుతు మంగళవారం వచ్చిన ధరఖాస్తుల విచారణ ప్ర క్రియను ప్రారంభించామని అర్హులైన లబ్దిదారుల ఎంపిక కూడా త్వరలో పూర్తి చేయుటకు జిల్లా కలెక్టర్ ఆదేశించారని తెలిపారు. 12 విచారణ టీమ్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ధరఖాస్తులు వార్డుల వారీగా పెద్ద మొత్తంలో వస్తున్నట్లు గమనించి ఒక్క వార్డుకు రెండు విచారణ టీమ్‌లను 92 మందితో విచారణ టీమ్‌లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

## కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టు

చిట్యాల, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



వరంగల్ యూత్ కాంగ్రెస్ నాయకుడు తోట పవన్‌పై అధికార పార్టీ నాయకులు దాడి చేయడం పిరికిపంద చర్య అని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కందటి రమేష్‌రెడ్డి తెలిపారు. దాడికి గురైన పవన్‌ను పరామర్శించడానికి వెళ్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను పోలీసులు బుధవారం ముందస్తు అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో కందాటి రమేష్‌రెడ్డి, దామనూరు సైదులు, గంగాపురం గణేష్, వల్లమల్ల యాదగిరి, చొల్లేటి శ్రీకాంత్‌లు ఉన్నారు.

## దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

నాగారం 22 ప్రభాత వార్త:

పశ్చిమ వరంగల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు తోట పవన్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని నాగారం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెలమకంటి సోమయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేపట్టిన హాత్ సే హాత్ యాత్రకు లభిస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక బిఆర్ఎస్ నాయకులు దాడులకు పాల్పడుతున్నారని ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పవన్‌కు ఏదైన జరిగితే ఎంఎల్‌ఏ వినయ్‌భాస్కర్ పూర్తి భాధ్యత వహించాలని అన్నారు. దాడి చేసిన వారిని గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## నట్టల నివారణ మందు పంపిణీ

ప్రభాత వార్త తిరుమలగిరి:



తిరుమలగిరి మండలంలోని తాటిపాముల గ్రామంలో పశు వైద్యశాఖ ఆధ్వర్యంలో బుధవావారం గొర్రెలకు నట్టల నివారణ మందులు సర్పంచ్ ఎర్ర శోభ శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నట్టల నివారణ మందు ఉచితంగా పంపిణీ చేస్తుందని గొర్రెల మేకల పెంపకదారులు వినిఏయోగించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏడి రవిప్రసాద్, డాక్టర్ రజిత, వెటర్నరి అసిస్టెంట్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి



నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

మారుతున్న కాలానికనుగుణంగా టెక్నాలజీని ఆసరాగా చేసుకుని సులువుగా డబ్బులు సంపాదించాలనే సైబర్ నేరగాళ్ల సంఖ్య కూడా పెరుగుతుందని, వీరి మాయలో పడి ఎంతో మంది అమాయకులు బలవుతున్నారని జిల్లా ఎస్పీ కె. అపూర్వరావు పేర్కొన్నారు. బుధవారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే లింకులు, మెసేజ్‌లు క్లిక్ చేయకూడదని, నకిలీ వెబ్‌సైట్ల ద్వారా అమాయకులను నమ్మించి వారి వద్ద నుండి డబ్బులు లాగేస్తున్నారన్నారు. అంతే కాకుండా వైద్య సహాయం, పేరు పొందిన కంపెనీలలో ఉద్యోగాల పేరుతో సులభంగా నమ్మే మోసాలను ఎంచుకుని మోసాలు చేస్తున్నారని, లోన్ యాప్ అంటూ సులభంగా లోన్‌లు ఇస్తూ అధిక వడ్డీలు వసూలు చేస్తూ మీ డేటాను తమ ఆధీనంలోకి తీసుకుని ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. అటువంటి యాప్‌లను ఎవరూ డౌన్‌లోడ్ చేయకూడదని, ఎవరైనా ఇలాంటి మోసాలకు గురైతే వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులను సంప్ర దించాలని లేని యెడల హెల్ప్‌లైన్ నెంబర్ 1930 లేదా 155260కు కాల్ చేసి తెలియజేయాలన్నారు.

# అవినీతి కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించాలి

### బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని

ప్రభాత వార్త తిరుమలగిరి:

రాష్ట్రంలో పరిపాలిస్తున్న అవినీతి కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దే దించాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. బుధవారంమండల కేంద్రంలోని పాత గ్రామంలో ప్రజా గోష బిజెపి భరోసా కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రెండు పర్యాయాలు అధికారంలో ఉన్న కెసిఆర్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు పంగనామాలు పెట్టి అవినీతి అక్రమాలకు పాల్పడుతుందని చెప్పారు. రైతులు పంట భీమా పథకం కేంద్ర ప్రభుత్వం ప్రీమియం చెల్లించకుండా రైతలకు అన్యాయం చేస్తుందని చెప్పారు. నిరుపేదలకు అనారోగ్య సమస్యలు వచ్చినట్లయితే ఆయుష్మాన్ భవ పథకాన్ని వినియోగించుకోవాలని కేంద్ర ప్రభుత్వం పథకాన్ని ప్రవేశపెడితే రాష్ట్ర ప్రభుత్వం ఆ పథకం ఉన్న సంగతి ప్రజలకు తెలియకుండా చేస్తువదని ఆరోపించారు. రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తామని గొప్పలు చెప్పుకునే బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల మోటర్ల ఆటోమెటిక్ స్టాటర్లను



తొలగిస్తూ రైతలను ఇబ్బందుకు గురి చేస్తుందన్నారు. కరెంట్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితిలో రైతులు ఉన్నారన్నారు. ఆటోమెటిక్ స్టాటర్లు ఉన్నట్లయితే పొలంలో నీళ్ల పెట్టి రైతులు ఇతర పనులు చేసువచ్చని చెప్పారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండు పార్టీలు ఒకటేనన్నారు. 2018లో 19 మంది కాంగ్రెస్ పార్టీ ఏమ్మెల్యేలు గెలిస్తే 13 మందిని కెసిఆర్ కోడి పిల్లలను కొనుగోలు చేసినట్లు పార్టీలో చేర్చుకున్నారని చెప్పారు. తుంగతుర్తి నియోజక వర్గంలో ల్యాండ్ సాండ్ మాఫియా కొనసాగుతుందన్నారు. అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న బిఆర్ఎస్ పార్టీని గద్దె దించి బిజెపి పార్టీని గెలిపించాలని కోరారు.

### పలువురు బిజెపిలో చేరిక :

తిరుమలగిరి మున్సిపాలీట్టలోని రెండవ వార్డు కౌన్సిలర్ హరుమంతుతో పాటు 300 మంది వివిధ పార్టీల నుండి బిజెపి పార్టీలో చేరారు. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్‌రావు వారికి బిజెపి కండువా కప్పి



పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రయంలో బిజెపి పార్టీ ఇంచార్జి ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జి కడియం రామ చంద్రయ్య, ఎన్.మహేశ్వర్‌రావు, వై.దీనదయాల్, ఎం.యాదగిరి, కొండ సోమయ్య, మూల మెంకటరెడ్డి, మల్లేపాక సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## నట్టల నివారణ మందులు సద్వినియోగం చేసుకోవాలిః ఎంపిపి

నాగారం 22 ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న నట్టల నివారణ మందు లను గొర్రెల మేకల కాపర్లు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి కూరం మణి వెంకన్న అన్నారు. బుధవారం నాగారం మండల కేద్రంలో నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ మూగ జీవాలలో నట్టల వలన పెరుగుదల లోపించి బరువు తగ్గడం ప్రత్యు త్పత్తి సమస్యలు ఏర్పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 2561 గొర్రెలు మరియు మేకలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేసినట్లు వెటర్నరి డాక్టర్ బత్తుల రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ సంచాలకులు వెంకన్న, ఎల్‌ఎస్‌ఏ మురళి, గొర్రెల, మేకల కాపరులు అనిల్, మల్లేష్, లింగరాజు, మహేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు

చిట్యాల, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఆర్‌బిఎస్‌కె మొబైల్ హెల్త్ టీమ్ డాక్టర్ల బృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ బృందంలో డాక్టర్ గాయత్రి, ఫార్మాసిస్టు విజయ కుమార్, ఎఎన్ఎం కవిత, ప్రధానోపాధ్యాయులు స్లీవమ్మా, ఉపా ధ్యాయులు బాదం భిక్షపతి, విజయలక్ష్మి, శ్రీదేవి, రూప తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరం ప్రారంభం

నాగారం 22 ప్రభాత వార్త:



నాగారం మండల పరిదిలోని మాచిరెడ్డిపల్లి గ్రామంలో బుధవారం ఉచిత కంటి వెలుగు శిబిరాన్ని ఎంపిపి కూరం మణి వెంకన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో అంధత్వాన్ని నివారించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కంటి వెలుగు పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హర్షవర్ధన్, సర్పంచ్ ప్రేమలత వెంకట్‌రెడ్డి, ఉప సర్పంచ్ మహేష్, హెల్త్ సూపర్ వైజర్ వినోద, ఆశాలు, అంగన్‌వాడి కార్యకర్తలు, గ్రామపంచాయతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అద్దంకికి తుంగతుర్తి టికెట్ ఇవ్వొద్దు

ప్రభాత వార్త తిరుమలగిరి:



తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గ స్థానం టికెట్ అద్దంకికి ఇవ్వద్దని తుంగతుర్తి నియోజకవర్గ ఎన్ఎస్‌యుఐ నాయకులు సంతోష్‌నాయక్ అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలను నడి సముద్రంలో వదిలి నేడు తుంగతర్తి టికెట్ ఆశించడం ఎంత వరకు సమంజసమన్నారు. ఓటర్లను అనాధలుగా మార్చి దిక్కులేని వారిగా వదిలేసిన అద్దంకికి టికెట్ ఇవ్వొద్దని కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసే నాయకులకు టికెట్ ఇస్తే గెలుపు ఖాయమన్నారు.

## స్నేహానికి మించిన దైవం లోకాన ఏమీ లేదని నిరూపించిన మిత్రులు

అడ్డగూడూరు, ప్రభాతవార్త :



అడ్డగూడూరు మండల కేంద్రానికి చెందిన దాసరి సతీష్ ఇటీవల ఆత్మహత్య చేసుకుని మరణించగా మిత్రుని కుటుంబానికి అండగా అతనితో చదువు తున్న 2006 -2007 బ్యాచ్‌కు చెందిన మిత్రులు ఒక్కటై స్నేహితుడిని తలుసుకుని సతీష్ కుటుంబానికి రూ.50వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కుటుంబంలో ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించుకోవాలి తప్పా తొందరపాటు నిర్ణయాలతో కుటుంబాలకు, భార్య, పిల్లలకు దూరం కావద్దని తమ మిత్రుడు చిన్న వయస్సులోనే తనువు చాలించడంపై కన్నీరు పర్యంతమై మిత్రుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అదేవిధంగా సతీష్ తండ్రితో చదువుకున్న అలనాటి 1982 బ్యాచ్‌కు చెందిన తండ్రి స్నేహితులు కొడుకును కోల్పోయిన మిత్రుడికి అండగా నిలుస్తూ రూ.80వేలు ఇచిన ఆదుకుని స్నేహానికి వరమార్థం చూపించారు. స్నేహానికి మించిన దైవం లోకాన ఏమీ లేదని మిత్రులు నిరూపించారు.

## నూతన వధూవరులు ఆశీర్వదించిన ఎమ్మెల్యే

గుండాల ప్రభాతవార్త:



గుండాల మండల కేంద్రంలోని హైమావతి గార్డెన్‌లో అన్నె పర్తి శ్రీరాములు కూతురు వివాహానికి ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేశ్వరం, చిందం ప్రకాష్, కోల్కొండ రాములు, మాదరబోయిన రాంమల్లు, అంబాల సర్పంచ్ బాసిరెడ్డి, గిరి కత్తుల శ్రీనివాస్, సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు ధార సైదులు, గుండాల శాఖ అధ్యక్షుడు అన్నెపర్తి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## రికార్డులను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

బొమ్మలరామారం, ప్రభాతవార్త :

మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం నాడు యాదాద్రిభువనగిరి జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ .. ధరణిలోని సమస్యను త్వరలో పరిష్కరిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పద్మసుందరి, డిప్యూటీ తహసిల్దార్ క్రిష్ణచారి, ఆర్‌లు పాల్గొన్నారు.

## సమాజంలో ప్రతి ఒక్కరు సేవా గుణాన్ని అలవర్చుకోవాలి

తుంగతుర్తి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:

సమాజంలో ప్రతి ఒక్కరు సేవా గుణాన్ని అలవర్చుకోని ముందుకు పోవాలని తెలంగాణ ఉద్యమ నాయకుడు జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు ఒరుగంటి సత్య నారాయణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రామాలయంలో తన 56వ వివాహం వార్షికోత్సవం పురస్కరించుకొని తన సహ దర్మచారిని సుశీలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్వీట్లు పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు, శ్రేయోభిలాషులు, ఒరుగంటి సుభాష్ స్రవంతి ఒరుగంటి శ్రీనివాస్, దీప్తి తదితరులు పాల్గొన్నారు.



# హామీలకే తప్ప అమలుకు నోచుకోని రైతు రుణమాఫీ

మోత్కూరు, ప్రభాతవార్త :



గత నాలుగేండ్లుగా రైతులను ఊరిస్తున్న లక్షలోపురుణమాఫీ ప్రభుత్వం హామీ ఇచ్చిందే తప్ప, అమలుకు నోచుకోలేదని, ఇప్పటికైనా వెంటనే అమలు చేయాలని సీపీయం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రోజు సీపీయం పార్టీ దత్తప్పగూడెం గ్రామశాఖ సమావేశం మామిడి పద్మ అధ్యక్షతన జరిగింది. ఇ ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ .. ఎన్నికల ముందు 2018 డిశంబర్ నాటికి లక్ష రూపాయల లోపు రైతులు తీసుకున్న పంట రుణాలను మాఫీ చేస్తామని హామీ ఇచ్చి మెనిఫెస్టోలో కూడా ప్రకటించి అనుకున్నట్లుగానే తెరాస ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పాఉట, కేసిఆర్ ముఖ్యమంత్రి కావడంతో పంట రుణాలు మాఫీ అవుతాయని ఆశించిన రైతులకు, రెండు సార్లు అసెంబ్లీ సాక్షిగా రుణమాఫీ చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం కేవలం రూ.25వేల లోపు తీసుకున్న రైతులకు మాత్ర రుణమాఫీ చేసిందని, మిగతా హామీ ఇచ్చి కాలయాపన చేస్తుందని ధ్వజమెత్తారు. ఈ నాలుగు సంవత్స రాల కాలంలో రుణమాఫీ అంత బ్యాంకుల్లో వడ్డీలు పెరిగాయని, రైతులు మాత్రం తమకు రుణమాఫీ ఎప్పుడు అవుతుందని గంపెడు ఆశతో ఎదురుచూస్తున్నారని అర్హులైన వారందరికి లబ్ధి చేకూర్చే విధంగా ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీయం పార్టీ మండల కమిటీ సభ్యులు మామిడి కృష్ణ, పిట్టల చంద్రయ్య, దడిపల్లి ప్రభాకర్, దేవసరి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల బకాయిలు మార్చి 31లోపు చెల్లించాలి

గుండాల ప్రభాతవార్త:



మార్చి 31లోపు అన్ని వాహనాల బకాయి టాక్సులు చెల్లించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, విజిలెన్స్ ఎన్‌పోర్స్ మెంట్ అధికారి గంట రవీందర్ అన్నారు. గుండాల మండల కేంద్రంలో వాహనాల తనిఖీ నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. మార్చి 31లోపు వాహనాలు రెండు లక్షల, 39 వేల వాహనాలు టాక్స్ కట్టకుండా రోడ్లపై తిరుగుతున్నాయని, ముఖ్యంగా ట్రాక్టర్లు, కమర్షియల్ అగ్రికల్చర్ ట్యాక్స్ కట్టకుండా రోడ్డుపై తిరుగుతున్నాయని, వాటిని చెల్లించే విదంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్ఫోర్స్మెంట్ ద్వారా అన్ని గ్రామాలు పట్టణాలు తిరిగి బండ్లను సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ సమీపంలో ఉన్న రవానా శాఖా కార్యలయానికి వెళ్లి వాహనాలకు సంబంధించిన బకాయిలను చెల్లించాలని అన్నారు. ఎన్ఫోర్స్మెంట్ వారికి దొరికితే ఒకటికి మూడింతలు టాక్స్ చేయాల్సి వసుతనందిన, వాహనాల యజమానులు దీన్ని అర్థం చేసుకుని ఈనెల 31 వరకు ట్యాక్స్ చెల్లించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా గుండాల రెండు వాహనాలను సీజ్ చేశారు.

## ఆయిల్ ఫాం పెంపకంపై రైతులు ఆసక్తి చూపాలి

వలిగొండ ప్రభాతవార్త:



ఆయిల్ ఫామ్ మొక్కల పెంపకంపై ఆసక్తి చూపాలని రైతులకు రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి సూచించారు. బుధవారం మండలంలోని జంగారెడ్డిపల్లిలో రైతుబంధు మహేందర్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో 12 ఎకరాలలో ఆయిల్ ఫామ్ మొక్కలను నాటే కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శివరాత్రి ఎల్లమ్మ, బిఆర్ఎస్ మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి, ఎమ్మె లింగస్వామి, మండల రైతు కో ఆర్డినేటర్ పడమటి మమత, మాజీ సింగల్‌విండో చైర్మన్ వాకిటి అనంతరెడ్డి, పొరెపాక బిక్షపతి, మాజీ ఎంపీపీ చిటిటడి జనర్దన్ రెడ్డి, సత్యనారాయణ, బత్తిని నాగేష్, ఎంఎల్ అంజలిదేవి, ఏఈఓలు తదితరులు పాల్గొన్నారు.

## మేకలకు, గొర్రెలకు ఉచిత నట్టల నివారణ మందులు పంపిణీ

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండల కేంద్రంతోపాటు మల్కాపురం, దత్తాయిపల్లి గ్రామాల్లో గొర్రెలకు, మేకలకు ఉచిత నట్ట నివారణ మందులు పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ఎంపీపీ భూక్య సుశీల రవీందర్‌నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉచిత నట్టల నివారణ మందులు గొర్లకాపురులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దత్తాయిపల్లి ఎంపిటిసీ గిద్దె కరుణాకర్, సర్పంచ్ అమల బాలకృష్ణ, మండల పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసరావు, దత్తాయిపలిలన డాక్టర్ జనార్దన్, లైవ్ స్టాక్ అసిసెట్టంట్ శేఖర్, వెటర్నరీ అసిస్టెంట్ శంషుదీన రాఘవేందర్, గొల కాపరురన తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కు పంపిణీ

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం రుస్తాపూర్ గ్రామానికి చెందిన మాగిరెడ్డి జయమ్మ ధర్మారెడ్డికి కళ్యాణలక్ష్మి చెక్కుని బుధవారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేంద్రరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్, జెడ్పివైస్ చైర్మన్ ధనావత్ బిక్కునాయక్, సర్పంచ్ వంకరి లావణ్య, ఎంపీటీసీలు ధనావత్ మోహన్‌బాబునాయక్, గిద్దె కరుణాకర్, తహసిల్దార్ బ్రహ్మయ్య, గిర్దావర్ జహంగీర్, నాయకులు చాడ కరుణాకర్‌రెడ్డి, గుడిపాటి కర్ణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాతకు పూజలు నిర్వహించిన పడాల

గుండాల, ప్రభాతవార్త :

మండలంలోని బూర్జు బావి గ్రామంలో శ్రీదుర్గామాత అమ్మవారి ఉత్సవాలకు బిజెపి రాష్ట్ర నాయకులు ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పడాల శ్రీనివాస్ పాల్గొని అమ్మవారికి మొక్కులు సమర్పించి ప్రత్యేక పూజలునిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మరాఠీ భీరప్ప, మాజీ మండల అధ్యక్షులు మదన్ మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గంగాపురం రమేష్, కార్యదర్శి నర్సింహా, మల్లేశం, గ్రామ పార్టీ నాయకులు తోటకూరి శ్రీకాంత్, చెట్ల పల్లి కార్తీక్, వల్లాల నరేష్, గ్రామ బిజేపీ నాయకులు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## దళితులను చిన్నచూపు చూస్తే తగిన గుణపాఠం చెపుతాం

దామరచర్ల ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



దళితుల పట్ల ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తే వచ్చే ఎలక్షన్లలో తగిన గుణపాఠం చెపుతామని మాల మహానాడురాష్ట్ర ఉపాధ్యక్షులు తాళ్లపల్లి విజయ్ హెచ్చరించారు. బుధవారం దామరచర్ల మండలకేంద్రంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మూడు సార్లు ఎమ్మెల్యే గా వివాదరహితుడిగా పేరుగాంచిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న మృతి పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. కనీసం అధికార లాంఛనాలతో అంత్యక్రియలు జరపకుండా కెసిఆర్ తన నిజ స్వరూపం బయటపెట్టుకున్నాడన్నారు. తెలంగాణ బిడ్డలను ఊచకోత కోసిన నిజాం వారసులకు దేశం కాని దేశంలో చనిపోయినప్పటికీ అధికారిక లాంఛనాలతో అంత్య క్రియలు జరిపించిన బిఆర్ఎస్ ప్రభుత్వం దళితుడైన కారణం గానే సాయన్న మృతిపట్ల చిన్నచూపు చూసిందని అన్నారు. కాంగ్రెస్ ఎస్టీసెల్ జిల్లా ఉపాధ్యక్షుడు చందాల సదానందం మాట్లాడుతూ దళితుల పట్ల చిన్నచూపు చూస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికలలో తగిన గుణపాఠం చెపుతామని అన్నారు. ఈ కార్య క్రమంలో శివచరణ్‌నాయక్, తాళ్లపల్లి దావీద్ తదితరులు పాల్గొన్నారు.

## పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచాలని ఎస్ఎఫ్ఐ ఆందోళన

దామరచర్ల ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వసతిగృహ విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంచాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కొర్రా సైదానాయక్ డిమాండ్ చేశారు. బుధవారం దామరచర్లలో వసతి గృహ సమస్యలపై స్థానిక తహసిల్దార్‌కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర భ్ంగా ఆయన మాట్లాడుతూ నాలుగైదు నెలలుగా మెస్ బిల్లులు అందక పోవడంతో హాస్టల్ సంక్షేమ అధికారులు వడ్డీలకు తెచ్చి మరీ మెస్ బిల్లులు చెల్లిస్తున్నారని, సరైన పౌష్టికాహారం అందక పరీక్షల సమయంలో విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురయ్యే అవకాశం ఉందన్నారు. ఒకవైపు రోజు రోజుకు నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతున్నాయని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్‌ఛార్జీలు పెంచి విద్యార్థులను ఆదుకోవాలని కోరారు. పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఇంఛార్జ్ తహసిల్దార్ ఖాదర్‌కు అందించారు. ఈ కార్య క్రమంలో మండల కార్యదర్శి వీరన్న, ఆనంద్, రవి, అజయ్, విష్ణు, మౌనిక, అంజలి, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదవాలి : నారాయణరెడ్డి

ఆలేరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:



లక్ష్యాన్ని నిర్దేశించుకొని చదవాలని జిల్లా విద్యాశాఖ అధికారి కె. నారాయణరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కొలనుపాక గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన సమయంలో వండిన వంటలు మెనూ ప్రకారం లేవని, మెనూ ప్రకారం మధ్యాహ్నం భోజన పిల్లలకు అందించాలని సూచించారు. మధ్యాహ్న భోజనం సరిగా లేనందున పాఠశాల ప్రధానోపాధ్యాయులకు షోకాజు నోటీస్ జారీ చేస్తామని హెచ్చరించారు.

## ప్రజా ఉద్యమాలతోటే ప్రజాతంత్ర విప్లవం సాధ్యం

తుంగతుర్తి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:



ప్రజా ఉద్యమాల నిర్మాణంతో ప్రజాపంథా మార్గంలోనే జనతా ప్రజాతంత్ర విప్లవం సాధ్యమవుతుందని సీపీఐ ప్రజాపంథా జిల్లా నాయకులు ఎర్ర అఖిల్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సీపీఐ ప్రజాపంథా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కార్యాలయం ప్రారంభించి, జెండా ఆవిష్కరించి మాట్లాడారు. బారత కమ్యూనిస్టు విప్లహోధ్యమం ఆరంభమై 103 ఏళ్ల కాలమైందని శతాబ్ది ఉత్సవాలను నిర్వహించుకున్నామని, నూరేళ్ల కమ్యూనిస్టు ఉద్యమం అర్ధ శతాబ్దపు నక్సల్బరి ఉద్యం పోరాటాలకు నేలవైందని అన్నారు. అంతిమంగా సాధయు పోరాటం ద్వారానే ఈ వ్యవస్థను మార్చుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాపంథా డివిజన్ నాయకులు గొడ్డలి నర్సయ్య, కాసర్ల దుర్గయ్య, ఐఎఫ్‌టీయు జిల్లా అద్యక్షులు ఈర్జాల వెంకన్న, వేర్పుల కరుణాకర్, పరుశరాం, బత్తిని అనిల్, పుష్ప సుధాకర్, నాగరాజు, వెంకటేశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సిహెచ్‌సీ సెంటర్‌ను ఆకస్మిక తనికీ : చిన్న నాయక్

ఆలేరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:

ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్నటువంటి కాంట్రాక్ట్ పార్మసిస్ట్ తన విధుల పట్ల అలాగే ఆసుపత్రికి వచ్చే రోగులను మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రికి రెఫెర్ చేస్తుండగా అక్కడ తన చేతివాటం ప్రదర్శించి ప్రభుత్వ ఆసుపత్రికి కాకుండా కమిషన్లకు కక్కుర్తి పడి ప్రైవేట్ ఆసుపత్రులకు పంపుతున్నాడని పలువురు ఆధారాలతో గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టర్ పిర్యాదు చేయడంతో బుధవారం ఏరియా హాస్పిటల్ కోఆర్డినేటర్ చిన్న నాయక్ ఆధ్వర్యంలో ఇట్టి విషయపై అధికారులను కమిటీతో విచారణ చేపడుతున్నామని, హాస్పిటల్లో పాట్లు ఉన్నపై అధికారులకు



తెలియజేస్తామని తెలిపారు. ఆలేరులో గతంలో కంటే ఇప్పుడు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరిడెంట్ డాక్టర్ నిఖిల, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్‌టీయుసీ ప్లీసరీ సమావేశంలో పాల్గొన్న జనగాం ఉపేందర్‌రెడ్డి

ఆలేరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:

ఐఎన్‌టీయుసీ 33వ ప్లీనరీ సమావేశం కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున కార్గే అధ్యక్షతన జరిగిన సమావేశానికి బుధవారం ఎన్‌టీయుసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జనగామ ఉపేందర్‌రెడ్డి హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాయని, దుయ్యబట్టారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో తేవడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.




## తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వలేదు

ఆత్మకూర్ఎస్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:



ప్రత్యేక తెలంగాణలో కేసీఆర్ కుటుంబానికి పదవులు నిరుద్యోగులకు ఉద్యోగాలు రాలేదని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. ప్రజా కోసం బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా బుధవారం నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడినంక ఒక్కరికి తెల్లరేషన్ కార్డు ఇవ్వ లేదని అన్నారు. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు ఇస్తానని మహిళలను మోసం చేసాడని అన్నారు. రైతులకు ఒకేసారి రుణమాఫీ చేస్తానని ఇప్పటివరకు చేయడలేదన్నారు. అన్ని వర్గాలను మోసం చేయడంలో ప్రభుత్వం దిట్టన్నారు. బస్సు చార్జీలు పెంచారు. కరెంట్ చార్జీలు పెంచారు అని అన్నారు.

## దైవచింతనతో మానసిక ప్రశాంతత : ఎమ్మెల్యే

ఆలేరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:



దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డిలు అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద హరిహరపుత్ర అయ్యప్ప స్వామి నూతన దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లా డారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంక రయ్య, బీఆర్ఎస్ పట్టణ పుట్ట మల్లేష్, మొరిగాడి వెంకటేశ్, దాసి సంతోష్, పత్తి వెంకటేష్, ఆలేటి అనిల్, ముదిగొండ శ్రీకాంత్, పూల శ్రవణ్, కుండే సంపత్, పల్లె మహేష్, ఎండీ ఫయాజ్, మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

## పర్సును అందజేసిన యాదగిరిగుట్ట డిపో డ్రైవర్ హరికృష్ణ

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

యాదగిరిగుట్ట డిపో బస్సులో ప్రయాణిస్తున్న ఓ మహిళ మరచిపోయిన పర్సును బుదవారం తిరిగి ఆమెకు డ్రైవర్ హరికృష్ణ అప్పగించిన సంఘటన నెలకొంది. వివరాల్లోకి వెళితే యాదగిరిగుట్ట డిపో బస్సులో ఉప్పల నుండి చాడకు ప్రయాణించేందుకు బస్సు ఎక్కిన మహిళ చాలా స్టేజి వద్ద దిగి వెళ్లిపోయింది. ఈ క్రమంలో తన పార్స్‌ను మర్చిపోగా అది గమనించిన డ్రైవర్ హరికృష్ణ బస్సును వెంటనే పక్కకు నిలిపి, అక్కడే ఉన్న వ్యక్తి సాయంతో బైక్‌పై వెళ్లి మహిళకు పర్సును డ్రైవర్ అప్పగించాడు. పర్సులో నగదుతో పాటు బంగారు ఆభరాలు, ఇతర విలువై వస్తువులు ఉన్నాయి. దీంతో ఆ మహిళా డ్రైవర్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపి సంతోషం వ్యక్తం చేశారు.

## శ్రీ స్వామివారి సేవలో నాంపల్లి సివిల్ కోర్డు జడ్జి

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని నాంపల్లి సివిల్ కోర్టు జడ్జి అరుణకుమారి బుధవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఆలయంలో స్వామి అమ్మవార్ల దర్శనం అనంతరం అర్చకులు వేద ఆశీర్వచం చేశారు. రామ్మోహన్ అభిషేక లడ్డు ప్రసాదం అందించారు.

# ఎట్టకేలకు అమలు కానున్న ఆయుష్మాన్ భారత్

అనంతగిరి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం గత ఐదు సంవత్సరాల క్రితం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య రక్షణ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రజాభిప్రాయం మేరకు అమలు చేసేందుకు అంగీకరించిందని బిజెపి జిల్లా వాణిజ్య సెల్ కన్వీనర్ వంగవీటి శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇన్నాళ్లుగా పథకం అమలులో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంభించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, వైద్యాధికారులు ఎక్కడా ప్రసార మాధ్యమాల్లో రాకుండా జాగ్రత్త పడుతూ పథకాన్ని నీరుగార్చారని విమర్శించారు.



జిల్లా వైద్యాధికారుల నిర్లక్ష్యంపై కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రికి గ్రీవెన్స్ పిటిషన్ ద్వారా వివరించినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఆరోగ్య కేంద్రంలో ఆయుష్మాన్ భారత్ పథకం ఆవశ్యకత గురించి తెలియజేస్తూ బోర్డులు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా వైద్యఆరోగ్యశాఖకు కేంద్ర ప్రభుత్వం నుండి వివిధ పద్దుల కింద వచ్చిన నిధుల వినియోగంపై కేంద్ర ఆరోగ్యశాఖ ద్వారా విజిలెన్స్ ఎంక్వయిరీ చేపట్టాలని పిటిషన్ ద్వారా కేంద్ర విజిలెన్స్ ఎంక్వయిరీ చేపట్టాలని పిటిషన్ ద్వారా కేంద్ర మంత్రిని కోరినట్లు ఆయన తెలిపారు.

# మిషన్ భగీరథ నీటిని ఇంటింటికి అందించాలి

అనంతగిరి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

మిషన్ భగీరథ నీటిని ఇంటింటికి అందించాలని ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో జడ్పీ సీఈవో ఆదేశాల మేరకు మిషన్ భగీరథ, తాగు నీటి సమస్యలపై ప్రజాప్రతినిధులు, అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాగు నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. మిషన్ భగీరథ పైపులు లీకేజిల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. ట్యాంకుల నుండి నీరు సరఫరా అయ్యేలా చూడాలన్నారు. ప్రభుత్వం ఉన్నత లక్ష్యంతో ప్రతి ఇంటికి తాగు నీరు అందించేందుకు మిషన్ భగీరథ పథకాన్ని ప్రవేశపెట్టినందున సమర్ధవంతంగా అమలు చేసేందుకు కృషి చేయాలన్నారు. నీటి ఎద్దడి నివారణకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ, ఎంపీవో జగదీష్, మిషన్ భగీరథ అధికారులు పాల్గొన్నారు.



# సంపూర్ణ అంధత్వ రహిత సమాజ నిర్మాణానికి కంటి వెలుగు

మునగాల, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

రాష్ట్రంలో సంపూర్ణ అంధత్వ రహిత సమాజ నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని జడ్పీటీసి నల్లపాటి ప్రమీలా శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయితీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటి చూపు సమస్యలతో భాదపడుతున్న వారికి వైద్య సేవలందించి వారికి ఉచితంగా మందులు, కళ్లద్దాలు అందించేందుకు గాను రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ముందు చూపుతో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు కంటి వెలుగు శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. అవసరమైన వారికి మందులు, కళ్లద్దాలతో పాటు ఆపరేషన్లు ఉచితంగా చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతకాయల ఉపేందర్, వైద్య సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే

మునగాల, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

మండల పరిధిలోని నరసింహాపురం గ్రామపంచాయితీ పరిధిలో ఉన్న శ్రీ కృష్ణ హోమ్స్ నందు గ్రామీణ ఉపాధి హామీ పథక నిధుల నుండి రూ. 5 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ శంఖుస్థాపన చేసి శిలాఫలకం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఇంచార్జి సర్పంచ్ కారింగుల నాగమణి సైదులు, ఉపసర్పంచ్ అల్లి పద్మ చిన్నరామయ్య, ఎంపిపి యలకా బిందు నరేందర్‌రెడ్డి, కోదాడ ఎంపిపి చింతా కవితారెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ వల్లపురెడ్డి రామిరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తొగరు రమేష్, గ్రామశాఖ అధ్యక్షుడు బొమ్మ చిన్నవెంకన్న, కారింగుల సైదులు, నాయకులు నల్లపాటి శ్రీనివాస్, వేమూరి సత్యనారాయణ, కనుమర్లపూడి శ్రీనివాసరావు, కేశగాని వెంకన్న, విలాసకవి రమేష్‌రాజు, కత్తి వెంకటేశ్వర్లు, భాస్కర్, సత్తార్, ప్రవీణ్‌కుమార్, ఎంపీవో భూపాల్‌రెడ్డి, ఏఈ వసంత, కార్యదర్శి



పచ్చిపాల వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు చెరువుపల్లి శ్రీలత లింగయ్య, వీరబోయిన శ్రీను, కేశబోయిన సోమమ్మ, పుల్లూరి కృష్ణ, మాదాసు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

మునగాల, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో ఈ నెల 15వ తేదీన కామ్రేడ్ వెంపటి రాములు అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం సిపిఎం గ్రామశాఖ ఆధ్వర్యంలో వారికి కామ్రేడ్ ఆదిరెడ్డి జ్ఞాపకార్థం రూ. 5 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సిపిఎం మండల కార్యవర్గ సభ్యులు ఎస్‌కె సైదా, వీరబోయిన వెంకన్న, సింగిల్‌విండో డైరెక్టర్ వెంపటి వీరబ్రహ్మం, శాఖ కార్యదర్శులు భూతం వెంకన్న, వెంపటి వీరబాబు,



వెంపటి పరశురాములు, శ్రీను, సుందరయ్య, పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

# పాలవరంలో కంటి వెలుగు శిబిరం ప్రారంభం

అనంతగిరి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



మండల పరిధిలోని పాలవరం గ్రామంలో బుధవారం కంటి వెలుగు శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి లక్ష్మీప్రసన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంధత్వరహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. డాక్టర్ లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరాలకు ఇప్పటి వరకు ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కంటి వెలుగు వైద్యాధికారి హత్యానాయక్, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అసంక్రమిత వ్యాధుల కిట్‌లను సద్వినియోగం చేసుకోవాలి

అనంతగిరి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



మండల పరిధిలోని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం అసంక్రమిత వ్యాధులైన బిపి, షుగర్‌లకు సంబంధించిన ఎన్‌సిడి మందుల కిట్‌లను వైద్యాధికారి లక్ష్మీప్రసన్న పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీవనశైలి వ్యాధుల పట్ల అ ప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు క్రమం తప్పకుండా మందులు వాడడం మంచిదన్నారు. ఆహారంలో మార్పులు చేసుకోవడం వలన మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్‌నర్సు రత్నమేరీ, ఫార్మాసిస్టు శైలజ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫోటో: వెంకటరెడ్డిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్(కెడిడి 03)

# కాంగ్రెస్ నాయకురాలు జయమ్మ మృతి పట్ల ఎమ్మెల్యే సంతాపం

అనంతగిరి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



మండల పరిధిలోని మొగలాయికోట గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎయిర్‌ఫోర్స్ వెంకటరెడ్డి సతీమణి జయమ్మ బుధవారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ వారి నివాసానికి చేరుకుని వెంకటరెడ్డిని, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సంతాపం సానుభూతిని తెలిపారు. మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేసిన గొప్ప వ్యక్తి మౌలానా అబుల్ కలాం అజాద్ః

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 22ః**

భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేసిన గొప్ప వ్యక్తి మౌలానా అబుల్ కలాం అజాద్ అని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. బుధవారం అనుముల మండల ఎంపీపీ కార్యాయలంలో ఎంపీపీ సుమతిపురుషోత్తం అధ్వర్యంలో అబుల్ కలాం అజాద్ వర్ధంతి కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు భారతర్న శ్రీ మౌలానా అబుల్ కలాం అజాద్ వర్ధంతి సందర్భంగా మహనుభావులను స్మరించుకోవడం చాలా గొప్ప విషయమని కొనియాడారు. కార్యక్రమంలో వెనిగండ్ల పీఏఈసీఎస్ ఛైర్మన్ కోప్పోలు రామారావు, పెద్దవూర ఎంపీపీ సలహాదారులు చెన్ను సుందర్‌రెడ్డి, అనుముల మండల వైస్ ఎంపీపీ మాలే అరుణసత్యనారాయణరెడ్డి, రావుల రాంబాబు, కొండా రమేష్, కౌన్సిలర్ల జిల్లా ఫోరం అధ్యక్షులు వర్ర వెంకట్‌రెడ్డి, కొట్టాల సర్పంచ్ చింతకాయల వెంకటేశ్వర్లు, శ్రీనునాయక్, గుంటుక మధుసూదన్‌రెడ్డి, కొట్టాల శ్రీను, ముస్లీం మైనార్టీ జిల్లా నాయకులు అబ్దుల్ హలీం, షేక్ గౌస్, షేక్ అస్గర్, షేక్ మున్నా, జహీర్, ఖలీల్‌ఖాన్, అయ్యూబ్, మోయిన్, ముస్తాఫా, తదితర మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మాధవరం పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**మునగాల, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త**




మండల పరిధిలోని మాధవరం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలను బుధవారం జిల్లా కలెక్టర్ వెంకట్రావ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం ఐదవ తరగతి విద్యార్థుల తరగతి గదిలోకి వెళ్లి సులభ పద్దతిలో విద్యార్థులు విద్యనభ్యసించాలని పలు సూచనలందించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యను నేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. మన ఊరు - మన బడిలో భాగంగా నిర్మిస్తున్న పాఠశాలలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయులు నవీన్‌రెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

## సేవాలాల్ గిరిజన అరాధ్య దైవమే కాదు.. అందరి అరాధ్య దైవంః ఎమ్మెల్సీ, ఎమ్మెల్సీ

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 22ః**

శ్రీశ్రీశ్రీ. సంత్ సేవాలాల్ మహారాజ్ కేవలం గిరిజనుల అరాధ్య దైవమే కాదు.. అందరి అరాధయ దైవమని ఎమ్మెల్యే నోముల భగత్, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, ట్రైకార్ ఛైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్‌లు అన్నారు. అల్ ఇండియా బంజారా సేవా సంఘం అధ్వర్యంలో బుధవారం హాలియాలో బంజారుల భవనం కోసం ఇచ్చిన ఎకరం భూమిలో నిర్వహించిన సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి ఉత్సవాలు హాజరై బోగ్ బండార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు అధికారికంగా తెలంగాణలో ఉన్న దేశంలో ఇంకెక్కడా జరపడం లేదని ఇది మన తెలంగాణ ప్రభుత్వం గొప్పతనం అన్నారు. ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధి, సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దపీఠ వేస్తుందన్నారు. రాష్ట్రంలో అత్యధిక సంత్ సేవాలాల్ గుడులు ఉన్నాయని, అదే విధంగా గిరిజన గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. లంబాడా జాతిలో పూజలు చేసే విధానాన్ని



అమల్లోకి తేవడంతో పాటు గిరిజనుల జాతిని జాగృతం చేసిన మహనీయుడు సంత్ సేవాలాల్ మహారాజ్ అని అయన చూపిన మార్గంలో



నడవాల్సిన బాధ్యత మనందరికి ఉందన్నారు. స్వరాష్ట్రంలో గిరిజనుల వికాసం సాధించాలనే గొప్ప సంకల్పంతో గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని, స్వయం పరిపాలన విధానాన్ని అమలు చేసి గిరిజనులకు రాజ్యాధికారం దక్కేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని అన్నారు. అల్ ఇండియా బంజారా సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కేతావత్ బిక్షానాయక్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్, జెడ్పీ వైస్ ఛైర్మన్ ఇరిగి పెద్దులు, బాణావత్ బాబురావునాయక్, జెడ్పీటీసీలు భారతినాయక్, సూర్యాబాష్యానాయక్, ఎంపీపీ భగవాన్‌నాయక్, భాస్కర్‌నాయక్, ప్రవీణ్‌నాయక్, బిక్కునాయక్, జటావత్ రవినాయక్, బాణోతు సక్రునాయక్, మండల తహసీల్దార్ మంగా, ఎంపీపీ సలహాదారులు అవుల పురుషోత్తయాదవ్, శంకర్‌నాయక్, పాక్స్ ఛైర్మన్ జయరాంనాయక్, మార్కెట్ ఛైర్మన్లు మర్ల చంద్రారెడ్డి, జువ్వాజి వెంకటేశ్వర్లు, మోతీలాల్, మున్సిపాల్ ఛైర్మన్ సలహాదారులు వెంపటి శంకరయ్య, కౌన్సిలర్లు ప్రసాద్‌నాయక్, ఎంపీటీసీలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా, మండల, ఖగ్రామ నాయకులు, గిరిజన నాయకులు, సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## నట్టల నివారణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**మునగాల, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త**



గొర్రెలు, మేకల పెంపకందారులు, పశు పోషకులు నట్టల నివారణ మందుల శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ చింతకాయల ఉపేందర్, ఇంచార్జి పశు వైద్యాధికారి రవికుమార్‌లు పేర్కొన్నారు. నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలో మండల పశువైద్యశాఖ ఆధ్వర్యంలో శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 600 గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులను తాపించారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి రవికుమార్ మాట్లాడుతూ గొర్రెలు, మేకలలో నట్టల నివారణ మందుల వలన నట్టలు చనిపోయి జీవాలు ఆరోగ్యంగా ఉంటాయన్నారు. వాటి బరువు క్రమంగా పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది, రైతులు, గొర్రెలు, మేకల పెంపకందారులు పాల్గొన్నారు.

## గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ

**కోదాడ రూరల్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త**



మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో జిల్లా పశు వైద్య, పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో బుధవారం గొర్రెలు, మేకలకు నట్టల నివారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా పశు వైద్యాధికారి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా నట్టల నివారణ మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జీవాలకు ప్రతి మూడు నెలలకొకసారి నట్టలనివారణ మందులు తాపించడం వలన జీవాల మరణాల శాతం తగ్గడమే కాకుండా ఆరోగ్యంగా ఉండి బాగా ఎదుగుతాయన్నారు. రైతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో 550 గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులను వేసినట్లు మండల పశు వైద్యాధికారి నాగేంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేంద్ర, పశు వైద్య సిబ్బంది సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త**



వాసవి క్లబ్ కోదాడ వారి ఆధ్వర్యంలో బుధవారం చీదెళ్ల కృష్ణమూర్తి, సుబ్బారత్నమ్మ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా కుటుంబ సభ్యుల సౌజన్యంతో స్థానిక బస్టాండ్‌లోని 50 మంది యాచకులు, పేదవారికి అన్నదానం చేశారు. కాంగ్రెస్ నాయకులు, ఎంఎస్ విద్యా సంస్థల ఛైర్మన్ పందిరి నాగిరెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు ఇమ్మడి సతీష్‌బాబు, ప్రధాన కార్యదర్శి సేకు శ్రీనివాసరావు, కోశాధికారి వెంపటి ప్రసాద్, చల్లా విజయశేఖనర్, జగిని ప్రసాద్, పత్తి నరేందర్, బండారు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ నీరందేలా చూడాలి

**నడిగూడెం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త**



వేసవిలో తాగు నీటి సమస్య పరిష్కారంలో భాగంగా ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీరందేలా చూడాలని ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగిన అధికారులు, పంచాయితీ కార్యదర్శుల సమావేశంలో ఆమె మాట్లాడారు. తాగు నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. మిషన్ భగీరథ పైపులు లీకేజిల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. ట్యాంకుల నుండి నీరు సరఫరా అయ్యేలా చూడాలన్నారు. ప్రభుత్వం ఉన్నత లక్ష్యంతో ప్రతి ఇంటికి తాగు నీరు అందించేందుకు మిషన్ భగీరథ పథకాన్ని ప్రవేశపెట్టినందున సమర్థవంతంగా అమలు చేసేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో యర్రయ్య, ఎంపీవో లింగారెడ్డి, ఎఈ ఇర్ఫాన్, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

కోదాడ టౌన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని వాగ్దేవి విద్యా సంస్థల చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి అన్నారు. బుధవారం త్రివేణి డిగ్రీ కళాశాలలో చదివే విద్యార్థిని శ్రీలక్ష్మి, సహ క్రీడాకారిణి సంజన ఇటీవల మధ్యప్రదేశ్‌లో జరిగిన జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు వారిని శాలువా, పూలబొకేలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువులకే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణించాలన్నారు. గ్రామీణ ప్రాంతం నుండి వచ్చి ఉన్నత విద్యను అభ్యసిస్తూనే జాతీయ స్థాయిలో మహిళా కబడ్డీ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభను కనబర్చినందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కృషి, పట్టుదల ఉంటే ఏ రంగంలోనైనా రాణించవచ్చని, ప్రతిభకు పేదరికం అడ్డుకాదని నిరూపించిన శ్రీలక్ష్మిని ఆదర్శంగా తీసుకోవాలని, భవిష యత్‌లో క్రీడారంగంలో అత్యుత్తమ స్థాయికి



చేరుకునేందుకు కళాశాల ఎప్పుడూ తోడ్పాటునందిస్తుందన్నారు. ఈ కార ్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సిరికొండ శ్రీనివాస్, ఇంచార్జి శివశంకర్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# దేశం చూపు ముఖ్యమంత్రి కెసిఆర్ వైపు

కోదాడ రూరల్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో ఎనిమిది సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందిందని, మాకు కూడా తెలంగాణ మోడల్ పాలన కావాలనే ఆకాంక్షతోనే దేశం యావత్ ప్రజలు ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం పట్టణంలో ఓ ప్రైవేట్ కార్యక్రమానికి హాజరైన అనంతరం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోదాడ, మిర్యాలగూడ ఎమ్మెల్యేలు బొల్లం మల్లయ్యయాదవ్, నలమోతు భాస్కర్‌రావులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, రైతుబంధు, రైతుబీమా ఇతర పథకాలతో అన్నదాతలను ఆదుకుంటుందన్నారు. అన్నదాతలకు సాగునీరు సమృద్ధిగా అందిస్తున్నందున దేశవ్యాప్తంగా రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలు ముఖ్యమంత్రి కెసిఆర్ వైపు చూస్తున్నారన్నారు. రాజకీయ పార్టీల్లోని కొందరు రాజకీయ వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార, ప్రతిపక్షాలు సద్విమర్శలు చేసుకోవాలని, అలా కాకుండా వ్యక్తిగత విమర్శలతో పాటు వినకూడని భాషను ఉపయోగించడం మంచిది కాదని సూచించారు.



తెలంగాణ రాష్ట్రం శాంతిభద్రతల్లో దేశంలో నెంబర్‌వన్‌గా ఉందని అందుకే అంతర్జాతీయ స్థాయిలో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు హైద్రాబాద్‌కు వస్తున్నారని పేర్కొన్నారు. పరిశ్రమలకు అవసరమైన మౌళిక వసతులు, అనుమతులు సులభతరంగా లభిస్తుండడంతో పెట్టుబడులు పెట్టేందుకు పోటీపడుతున్న విషయాన్ని గుర్తు చేశారు. హైద్రాబాద్‌లో ఐటీ రంగం, పరిశ్రమలు రావడం వెనుక మంత్రి కెటిఆర్ కృషి ఎనలేనిదని పేరొ ్కన్నారు.

# సింగిల్ పర్మిట్ విధానం అమలయ్యే విధంగా చూడాలి

కోదాడ టౌన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



సింగిల్ పర్మిట్ విధానం అమలయ్యే విధంగా చూడాలని తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రామినేని శ్రీనివాసరావు బుధవారం తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు బొల్లం మల్లయ్యయాదవ్, నలమోతు భాస్కర్‌రావులకు విన్నవించారు. బుధవారం లింగమంతుల స్వామి దేవాలయానికి వచ్చిన సందర్భంగా వారిని సన్మానించి సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లారు. గత శాసనసభ ఎన్నికల్లో, మునుగోడు ఉప ఎన్నికల్లో రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సింగిల్ పర్మిట్ విధానం అమలు చేస్తామని ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి కెటిఆర్ పలుమార్లు హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సింగిల్ పర్మిట్ విధానం అమలు కాకపోవడంతో ఎక్కువగా చిన్న లారీ యజమానులు నష్టపోతున్నారని వారి వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్పందించి లారీ యజమానులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని వారు కోరారు.

# తాగు నీటి ఎద్దడి నివారణకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలి

కోదాడ రూరల్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



తాగు నీటి ఎద్దడి నివారణకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని, మిషన్ భగీరథ నీటిని ఇంటింటికి అందించాలని ఎంపిపి చింతా కవితారెడ్డి పేరొ ్కన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో జడ్పీ సీఈవో ఆదేశాల మేరకు మిషన్ భగీరథ, తాగు నీటి సమస్యలపై ప్రజాప్రతినిధులు, అధికారులతో సమావేశాన్ని నిర్వహజంచారు. ఈ సందర ్భంగా ఆమె మాట్లాడుతూ తాగు నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. మిషన్ భగీరథ పైపులు లీకేజిల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. ట్యాంకుల నుండి నీరు సరఫరా అయ్యేలా చూడాలన్నారు. ప్రభుత్వం ఉన్నత లక్ష్యంతో ప్రతి ఇంటికి తాగు నీరు అందించేందుకు మిషన్ భగీరథ పథకాన్ని ప్రవేశపెట్టినందున సమర్ధవంతంగా అమలు చేసేందుకు కృషి చేయాలన్నారు. నీటి ఎద్దడి నివారణకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలలో ఎంపీవో తుమ్మల నాగేశ్వరరావు, మిషన్ భగీరథ ఎఈ, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈలు, సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భోజనశాల నిర్మాణానికి విరాళం

నడిగూడెం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



స్థానిక శ్రీ షిర్డి సాయిబాబా మందిరంలో భోజనశాల నిర్మాణానికి గాను దాత ముందుకు వచ్చి బుధవారం విరాళం ప్రకటించారు. నడిగూడెంకు చెందిన వందనపు కృష్ణవేణి జ్ఞాపకార్ధం భర్త వెంకటేశ్వర్లు కుమారుడు చంద్రమోహన్, శృతి దంపతులు రూ. 25 వేలువిరాళం అందజేశారు. అదే విధంగా గురుపౌర్ణమి రోజున శాశ్వత అన్నదానంలో భాగంగా రూ. 11,116 విరాళం అందజేశారని ఆలయ ట్రస్టు అధ్యక్షుడు మండవ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి అనంతుల కృష్ణయ్య, గౌరవ సలహాదారులు పసుపులేటి భిక్షం తెలిపారు. ఈ సందర్భంగా దాతలను అభినందించారు.

# ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మత్తులు చేపట్టాలి

నడిగూడెం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



మండలంలోని కరివిరాల గ్రామంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయి నష్టపోతున్నందున వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని బుధవారం పలువురు రైతులు సబ్‌స్టేషన్ ముందు ఆందోళన చేపట్టారు. మూడు పర్యాయాలు ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో వరి పైర్లు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మత్తులు జరిపించి విద్యుత్‌ను పునరుద్ధరించాలని రైతులు కోరారు.

# వికలాంగులకు బస్‌పాస్‌ల మేళా

నడిగూడెం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

మండలంలోని సిరిపురం గ్రామంలో బుధవారం వికలాంగులకు బస్‌పాస్ మేళా నిర్వహించారు. సర్పంచ్ మొక్కా లక్ష్మీవీణ భిక్షపతి శిబిరాన్ని ప్రారంభించారు. కోదాడ ఆర్టీసి అధికారులు వికలాంగులకు బస్‌పాస్‌లను అందజేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పిఎస్ మండల అధ్యక్షుడు గురవయ్య, ఆర్టీసి అధికారులు రవికుమార్, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

# కవల పిల్లలుగా జన్మించడం అదృష్టం

కోదాడ రూరల్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

కవల పిల్లలుగా జన్మించడం ఎంతో అదృష్టమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో కవలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కవల పిల్లలను చూస్తే ఎంతో వింత కలుగుతుందన్నారు. కవలలను గుర్తు పట్టడ ం ఎంతో కష్టమన్నారు. పలు సందర్భాల్లో కవల పిల్లలు కూడా ఇబ్బందులు పడతారని గుర్తు పట్టక ఒకరిని బదులు మరొకరిని సంభోదించే ఆస్కారం ఉంటుందన్నారు. ఇంత మంది కవలలను ఒకే వేదిక మీదకు రావడం అభినందనీయమన్నారు. కవల పిల్లలను ఒకే వేదిక మీదకు తీసుకువచ్చిన చలిగంటి రామారావు, లక్ష్మణ్‌లను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కవితారెడ్డి, చందు నాగేశ్వరరావు, అనంతుల ఆంజనేయులు, కాటమరాయుడు, ప్రసాద్‌రెడ్డి, తుమ్మలపల్లి భాస్కర్, మామిడి రామారావు, వంటిపులి శ్రీనివాస్, జయ స్కూల్ ప్రిన్సిపాల్ వేణు, చలిగంటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ దేవతలను పూజించడం మన సంప్రదాయం

*కోదాడ రూరల్, ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త*

మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న శ్రీ ఏచర్ల ముత్యాలమ్మ తల్లి దేవాలయ నిర్మాణ పనులకు బుధవారం శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపిపి చింతా కవితారెడ్డి ప్రత్యేక పూజలు చేపట్టి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణలో గ్రామ దేవతలను పూజించడం సాంప్రదాయమని, సంస్కృతి సంప్రదాయాలకు మన తెలంగాణ పుట్టినిల్లు అన్నారు. ఏచర్ల ముత్యాలమ్మ ఆశీస్సులతో ప్రజలంతా పాడి పంటలతో సుఖసంతోషాలతో ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో సుభిక్షంగా ఉండాలని, అమ్మవారి ఆశీస్సులు ప్రజలపై మెండుగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మండలపు కృష్ణకుమారి శేషు, సర్పంచ్ యరమల సుశీల బెంజిమెన్, ఎంటిపిసి యరమల క్రాంతికుమార్, దేవాలయ కమిటీ చైర్మన్ గుండెబోయిన చిన్న లింగయ్య యాదవ్, గ్రామశాఖ అధ్యక్షుడు బట్టు



కోటేశ్వరరావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కలకొండ బాలకృష్ణ, పిఏసిఎస్ చైర్మన్ ముత్తవరపు రమేష్, దాసరి వీరబాబు, ఏఈ రాము, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

*కోదాడ టౌన్, ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బొలిశెట్టి కృష్ణయ్య అన్నారు. బుధవారం పట్టణంలోని 14వ వార్డులో 180, 181 బూత్‌లలో శక్తి కేంద్ర కార్నర్ మీటింగ్ శక్తి కేంద్ర ఇంచార్జి కోటకొమ్ముల భాగ్యమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రపంచంలో ఏ దేశంలో లేని విధంగా ప్రధాని మోదీ ఉచితంగా అందరికీ కరోనా టీకాలు అందించి ప్రజల ప్రాణాలు కాపాడాడన్నారు. తెలంగాణ ప్రభుత్వం వాడవాడనా మద్యం ఏరులై పారే విధంగా బెల్టుషాపులు పెట్టి ప్రజల జీవితాలను చిన్నాభిన్నం చేస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రజలు అర్థం చేసుకుని మోదీకి అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు రాము, జ్యోతి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కిరాజు యశ్వంత్, శక్తి కేంద్ర కోఆర్డినేటర్ సాతులూరి



హనుమంతరావు, పట్టణ అధ్యక్షుడు నకిరేకంటి జగన్‌మోహన్‌రావు, పిడతల శంకర్, మునగ నరేష్, వినయ్, పోలా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ప్రభుత్వానికి పతనం తప్పదు

## -బిజెపి రాష్ట్ర నాయకులు హరిశంకర్‌గౌడ్

*గుండాల (ప్రభాతవార్త):*

ప్రజా వ్యతిరేక విధానాల పంపిస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వానికి పతనం తప్పదని బిజెపి రాష్ట్ర నాయకులు సూదగాని హరిశంకర్ గౌడ్ అన్నారు. బుధవారం ఆయన గుండల మండలం, తుర్కలషాపూరం గ్రామంలో శక్తి కేంద్ర ఇంచార్జ్ శక్కుల రామచందర్ అధ్యక్షతన జరిగిన ప్రజా గోస బిజెపి భరోసా శక్తి కేంద్ర కార్నర్ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని అని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయ మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరిస్తూ నిత్యం ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని, ప్రత్యేక తెలంగాణ ఏర్పడితే నిధులు నియామకాలు ఉంటాయి అని పిట్ట కథలు చెప్పి అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరిస్తుందని ఆయన విమర్శించారు. అర్హులైన వారందరికీ డబుల్ బెడ్ రూంఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్ మంజూరితో పాటు ఏకకాలంలో రుణమాఫీ నిధులు రైతుల ఖాతాలో జమ చేయాలని హరిశంకర్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమండ్ చేశారు. పవర్ షెడ్యూల్ ప్రకటించకుండా, విద్యుత్ కోతలు ఎత్తివేయకుండా ఆటోమేటిక్ స్టార్ట్ తొలగిస్తే రైతుల చేతిలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఆలేరు నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగురుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మరాఠి బీరప్ప, మాజీ మండల అధ్యక్షులు జక్కిరెడ్డి



మధుమోహన్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గంగాపురం రమేష్ గౌడ్, మండల కార్యదర్శి ఎర్రగొల్ల నర్సింహ్మా, మండల దళిత మోర్చా అధ్యక్షులు చేడ నాగన్న, బిజెవైఎం ఆలేరు నియోజకవర్గ కో కన్వీనర్ పింగళి విజయ్‌రెడ్డి, మహిళ మోర్చా ఇజలాలన కార్యదర్శి చేడ ఎల్లమ్మ, మండల బిజెవైఎం అధ్యక్షులు మచ్చ వివాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు పగడాల అంబాదాసు, బీజేపీ సీనియర్ నాయకులు సోప్పరి పరమేశ్, యాదగిరి, పొన్నగాని బిక్షపతి, ఉప్పల మల్లేష్, బూత్ అధ్యక్షులు పరుగుల నరేష్, గడ్డం దయాకర్, వల్లాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త*

మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలనా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా, అధికారులు, ప్రజాప్రతినిధులుగా, అనధికారులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. హెచ్ఎంగా అవంతిక, జిల్లా కలెక్టర్‌గా లోహిత్, డీఈవోగా మణికంఠతేజ, ఎంఈవోగా భవ్యశ్రీ, ఎంపీడీవోగా హర్షవర్ధన్, ఉపాధ్యాయులుగా పలువురు విద్యార్థులు వ్యవహరించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి ప్రధానోపాధ్యాయురాలు సరిత బహుమతులను అందజేశారు. ఈ



కార్యక్రమంలో ఉపాధ్యాయులు బుంగపట్ల తిమ్మయ్య, యశోద, మానస, సౌజన్య, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ నిధులతోనే రాష్ట్రాభివృద్ధి

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త*



రాష్ట్ర అభివృద్ధిలో అత్యధిక నిధులు కేంద్ర ప్రభుత్వానివేనని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు చింతా సాంబమూర్తి, శేపూరి రవిందర్‌లు పేర్కొన్నారు. బుధవారం ప్రజా గోస - బిజెపి భరోసా కార్యక్రమంలో భాగంగా మండలంలోని వనిపాకల, వట్టిమర్తి గ్రామాల్లో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌కు వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీ తొమ్మిదేళ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ రానున్న రోజుల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్ర ఇంచార్జి వెంకన్న, మండల పార్టీ అధ్యక్షుడు పొట్లపల్లి నర్సింహగౌడ్, నాయకులు ముస్కుల చంద్రారెడ్డి, పల్లపు బుద్ధుడు, కన్నెబోయిన మహాలింగం, మాస శ్రీనివాస్, అనిల్, అశోక్, నర్రా గోపాల్‌రెడ్డి, లింగస్వామి, వెంకన్న, నరసింహ, రవి, సైదులు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల సమగ్రాభివృద్దే బిఆర్ఎస్ లక్ష్యం

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త*



పల్లెల సమగ్రాభివృద్దే బిఆర్ఎస్ లక్ష్యమని సీఎం కెసిఆర్ పల్లెల రూపురేఖలు మార్చేందుకు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయిస్తున్నట్లు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. బుధవారం మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదే విధంగా మన ఊరు - మన బడి కార్యక్రమంలో భాగంగా జడ్పీ ఉన్నత పాఠశాలలో రూ. 32 లక్షలతో నిర్మించనున్న పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసి రూ. 15 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ఆయన ప్రారంభించారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన పలువురు యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొలను సునీత వెంకటేష్, జడ్పీటీసీ సుంకరి ధనమ్మ యాదగిరి, సర్పంచ్ మర్రి జలంధర్‌రెడ్డి, ఎంపిటిసి ముద్దసాని నీతా వెంకటరమణారెడ్డి, ఉపసర్పంచ్ నూతి సత్యశ్రీ వెంకటేష్, ఎంపీడీవో లాజర్, వైద్యాధికారి ఉబ్బు నరసింహ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల అయిలయ్య, రాచకొండ కిష్టయ్య, కొలను సతీష్, బందారు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య తెలంగాణ దిశగా...

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త*

తెలంగాణలో ఏ ఒక్కరూ కూడా అనారోగ్యంతో బాధపడకూడదని, అందరికీ అన్ని రకాల వైద్యం మందులు అందుబాటులో ఉండేలా చూడాలనే ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఎన్నో కార్యక్రమాలలో భాగంగా గ్రామాలలో ఎన్‌సిడి కిట్ల పంపిణీ కూడా ఒకటి అని శాపల్లి గ్రామ సర్పంచ్ కర్నాటి ఉపేందర్ అన్నారు. బుధవారం నార్కట్పల్లి మండలంలోని శాపల్లి గ్రామపంచాయితీ కార్యాలయంలో ప్రభుత్వం తలపెట్టిన ఎన్‌సిడి(బిపి, షుగర్) మందుల కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక ఎంపిటిసి కనుకు అంజయ్యతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుడిసె ఉప్పలయ్య, బిఆర్ఎస్ మండల పార్టీ ప్రచార కార్యదర్శి భావపాక రవి కుమార్, ఏఎన్ఎమ్ సుశీల, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్వయం పాలనతోనే నాయకత్వ లక్షణాలు



చిట్యాల రూరల్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

విద్యార్థి దశ నుండే ఉన్నత ఆశయాల సాధనకు లక్ష్యాలను నిర్దేశించుకోవాలని పాఠశాల భాద్యులు, డైరెక్టర్ బొడిగె రవీందర్, ప్రిన్సిపాల్ బొడిగె విజయ్‌కుమార్ అన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి సహచరులకు భోదించి ఆకట్టుకున్నారు. మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ ఉన్నత పాఠశాలలో స్వయంపాలన దినోత్సవాన్ని బుధవారం ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా, అధికారులు, ప్రజాప్రతినిధులు, అనధికారులుగా వ్యవహరించారు. ప్రిన్సిపాల్‌గా రొండి చైతన్యశ్రీ, వైస్ ప్రిన్సిపాల్‌గా బోగ ఆనంది, విద్యాశాఖ మంత్రిగా కొత్త ప్రణయ్, జడ్పీ చైర్మన్‌గా బొమ్మగోని ప్రత్యూష, జిల్లా కలెక్టర్‌గా కొండ విన్ని, జిల్లా విద్యాశాఖ అధికారిగా మెట్టు వర్షిత, ఉప విద్యాధికారిగా మామిడి క్రితిక్ష, మండల విద్యాధికారిగా ఆవుల కావ్యశ్రీలతో పాటు పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి సందడి చేశారు. ఉపాధ్యాయులు కోనేటి యాదగిరి పర్యవేక్షించారు. ఈ సందర్బంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బొడిగె రాణి, రుద్రారపు లావణ్య, రుద్రారపు మల్లేష్, రెడ్డిమల్ల ప్రశాంతి, మునుకుంట్ల వేణు, రొండి మాధవి, మర్రి రామలింగం, కోనేటి యాదగిరి, విద్యార్థులు పాల్గొన్నారు.

## అరుదైన వైద్యంతో భారీ కణితి తొలగింపు: డాక్టర్ రమాదేవి

మిర్యాలగూడ క్రైం,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

అందుబాటులో ఉన్న అధునాతన వైద్య సౌకర్యాన్ని వినియోగించుకొని రోగులకు మెరుగైన వైద్యం అందించేలా వైద్యరంగంలో నిష్ణాతులైన వైద్యులు కొన్ని అరుదైన శస్త్ర చికిత్సలను సునాయసంగా చేసి ప్రాణాలను కాపాడడం అభినందనీయం. అలాంటి ఘటన మిర్యాలగూడ పట్టణంలోని రమా నర్సింగ్‌హోంలో బుధవారం చోటు చేసుకుంది. ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రమాదేవి మాట్లాడుతూ తిప్పర్తి మండలం ఇండ్లూ గ్రామానికి చెందిన 28 ఏళ్ల వయస్సు ఉన్న ఏపూరి సువర్ణ గత కొంతకాలంగా కడుపు నొప్పితో బాధపడుతుండడంతో చికిత్స నిమిత్తం తమను సంప్రదించగా అమెకు అన్ని వైద్య పరీక్షలు చేసిన అనంతరం కడుపులో భారీ కణితి ఉన్నట్లు గుర్తించారు. కణితి తొలగింపుకు శస్త్ర చేసిన వైద్యులు అమె కడుపు నుండి 5.25కిలోల గల కణితిని తొలగించారు. ఎంతో శ్రమించి ప్రాణానికి ఎలాంటి ప్రమాదం జరగకుండా అవసరమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకొని శస్త్ర చికిత్స చేసి ప్రాణాలు కాపాడినట్లు తెలిపారు. బాధితురాలి అరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందన్నారు. అమెకు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నట్లు తెలిపారు.



## పరిసరాల పరిశుభ్రతకు




మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

ప్రకృతిని కాపాడుకునేందుకు సహజ వనరుల వృదాని అరికట్ట పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా పరిసరాల పరిశుభ్రతను పాటించాలని లిటిల్‌ఫ్లవర్ ప్రధానోపాధ్యాయులు కెకె జయరాజన్ అన్నారు. బుధవారం పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలోని లిటిల్‌ఫ్లవర్ విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమంపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మన చుట్టు ఉన్న పరిసరాలను పర్యావరణంగా భావించి వాటిని కాపాడుకునేందుకు ప్లాస్టిక్ నిషేదంతో పాటు మొక్కలను పెంచాలని, విద్యుత్ పరమైన వస్తువుల వినియోగాన్ని నివారించాలన్నారు. చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా తడి, పొడి చెత్తను వేరే వ్వరుగా వేసేందుకు కుండీలను ఏరాప్టు చేయాలన్నారు. పచ్చదనం పెంచడంతో పాటు భారీ ఎత్తున మొక్కలు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేతల ముందస్తు అరెస్ట్

మిర్యాలగూడ క్రైం,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త




టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు వరంగల్‌లో యూత్ కాంగ్రెస్ నాయకులు తోట పవన్‌పై బిఆర్ఎస్ నాయకులు దాడి చేసిన సంఘటనపై యూత్ కాంగ్రెస్ పిలుపు మేరకు ఎస్‌పి కార్యాలయం ముట్టడి కార్యక్రమానికి వెళ్తుతుండగా కాంగ్రెస్ నాయకులను ముందస్తు అరెస్ట్ చేసి ఒన్‌టౌన్ స్టేషన్‌కు తరలించినట్లు సిఐ రాఘవేంద్ర తెలిపారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్, సామాజికవేత్త, మిర్యాలగూడ మున్సిపల్ కాంగ్రెస్‌ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్‌అర్), పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, కోడిరెక్క ఇంద్రకుమార్, ఇమ్రాన్, వెంకటకృష్ణ, పొలిశెట్టి అంజయ్, కౌన్సిలర్లు జాని, రామకృష్ణలున్నారు. అదే విధంగా టూటౌన్ పోలీసులు కౌన్సిలర్ జాని, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ అజారుద్దీన్, బాలులను అరెస్ట్ చేసి సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.

## జీవాలను రోగుల భారీ నుండి కాపాడుకోవాలి




త్రిపురారం,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

జీవాలను రోగుల భారీ నుండి కాపాడుకునేందుకు ముందస్తు వ్యాధి నిరోధ టీకాలను వేయించుకోవాలని ఎంపిపి అనుముల పాండమ్మ అన్నారు. బుధవారం మండలకేంద్రంతో పాటు పెద్దదేవులపల్లి, అంజనపల్లి గ్రామాల్లో పశుసంవర్ధకశాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని జడ్‌పిటిసి ధనావత్ భారతితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి డాక్టర్ సంకలమద్ది శశికళ మాట్లాడుతూ ప్రత్యేక నట్టల నివారణ కార్యక్రమాన్ని మండలంలోని వివిధ గ్రామాల్లో ఈనెల 22 నుండి వచ్చే నెల 2 వరకు నిర్వహిస్తున్నందున ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. 1842 గొర్రెలు, 689 మేకలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రిపురారం గొర్రెలపెంపకందారుల సంఘం అధ్యక్షులు చింతకాయల యాదయ్య, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్‌నాయక్, పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు నాగరాజురెడ్డి

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



మండలంలోని పిట్టంపల్లి గ్రామానికి చెందిన తుమ్మల నాగరాజురెడ్డి బిఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడిగా ఇటీవల నియమితులయ్యారు. ఈ సందర్బంగా బుధవారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే చిరుమర్తి నాగరాజుకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాల్లోని యువతతో మమేకమై బిఆర్ఎస్ సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరిస్తూ రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొలను సునీత వెంకటేశంగౌడ్, జడ్పీటీసి సుంకరి ధనమ్మ యాదగిరి, పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల అయిలయ్య, ఎంపిటిసి దేవరపల్లి సత్తిరెడ్డి, సర్పంచ్ ఈసం బాబు, బండారు ప్రభాకర్‌రెడ్డి, కొమిరెల్లి మోహన్‌రెడ్డి, బండారు మధుసూదన్, సింగిరెడ్డి గోపిరెడ్డి, కోమిరెల్లి రాంరెడ్డి, సింగిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, రేపాల తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధి చూసి ఓర్వలేక ఆరోపణలు

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే ప్రతిపక్ష నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విమర్శించారు. బుధవారం మండలంలోని చిన్నకాపర్తి, బోయగుబ్బ గ్రామాల్లో సుమారు రూ. 55 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంఖుస్థాపన చేసి మాట్లాడారు. 70 ఏళ్లలో ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి ఎనిమిదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసి చూపిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొలను సునీత వెంకటేష్, జడ్పీటీసి సుంకరి ధనమ్మ యాదగిరి, సర్పంచ్‌లు బోయపల్లి వాణి శ్రీనివాస్‌గౌడ్, కంచర్ల సునీత వెంకట్‌రెడ్డి, ఎంపిటిసి ఉప్పరబోయిన అంజమ్మ స్వామి, సొసైటీ చైర్మన్ రుద్రారపు భిక్షపతి, నకిరేకంటి పూర్ణిమ, మండల అధ్యక్షుడు ఆవుల అయిలయ్య, రాచకొండ కిష్టయ్య, కొలను సతీష్, హెచ్చు స్వామి, పెరిక సైదులు, పెద్దబోయిన సత్తయ్యయాదవ్, చింతకింది వెంకటేష్, వలిగొండ రామచంద్రం, కొత్త మల్లేష్, మాదగోని రామకృష్ణ, రత్నం నర్సింహ, తుమ్మల నాగరాజురెడ్డి, బాతరాజు రవీందర్, యాకారి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ పేలి ఇల్లు దగ్ధం

చందంపేట,ఫిబ్రవరి 22,ప్రభాతవార్త:



మండలంలోని పాత కంబాలపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని సర్కిల్ తండాలో గ్యాస్ సిలిండర్ పేలి రెండు ఇండ్లు పూర్తిగా దగ్ధం అయిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మేఘవత్ పంతు, మూడవత్ మకట్‌లాల్ ఇల్లు పక్కపక్కనే ఉండటంతో ఒకరి ఇంటిలో పేలిన గ్యాస్ సిలిండర్‌తో రెండు ఇండ్లు పూర్తిగా కాలిపోయాయని తెలిపారు. మిరపకాయలు అమ్మి తెచ్చిన డబ్బు 1.50రూపాయలు మంటల్లో కాలిపోయాయని తెలిపారు. రెండు ఇండ్లు పూర్తిగా దగ్ధం కావడంతో వారు కన్నీరుమున్నీరవుతున్నారు. పేద కుటుంబాలకు చెందిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

# కార్పొరేట్లకు కొమ్ముకాస్తున్న కేంద్ర ప్రభుత్వం : చెరుపల్లి సీతారాములు

*మిర్యాలగూడ అర్బన్,ఫిబ్రవరి 22*

కేంద్రంలోని ఎన్‌డిఎ అధ్వర్యంలోని ప్రభుత్వం ప్రజల ప్రయోజనాలను పణంగా పెట్టి పెట్టుబడిదారులకే భారీ ఎత్తున రాయితీలు ప్రకటించడంతో పాటు పన్ను ఎగవేతదారులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంలో విఫలమైందని కార్పొరేట్లకు కొమ్ముకాస్తుందని సిపిఎం కేంద్రకమిటి సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు అన్నారు. బుధవారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో పార్టీ రాష్ట్రకార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కలిసి విలేకర్లతో మాట్లాడుతూ మోది అదానీల బంధం దేశానికి ప్రమాదమని, సామాన్య, మధ్యతరగతి ప్రజలు తాము దాసుకున్న సొమ్మును వివిధ ప్రభుత్వరంగ సంస్థల్లో పొదుపు చేసేత్త వాటిని ప్రభుత్వం షేర్ల రూపంలో అదానీలాంటి బడా కంపెనీలో పెట్టుబడులు పెట్టి వారు దీవా తీయడంతో ప్రజల ఆస్తులకు భద్రత లేకుండా పోయిందన్నారు. ఉపాధి హామీ పథకం, ఆహార భద్రత, అటవీహక్కుల చట్టం, ధరల నియంత్రణ చట్టం కనుమరుగయ్యే పరిస్థితి నెలకొందన్నారు. ఏప్రిల్ 5న పార్టీ అధ్వర్యంలో ప్రజలను చైతన్యపరేచ్చందుకు మతోన్మోదం, కార్పొరేట్, ప్రపంచీకరణకు




వ్యతిరేకంగా మార్చి 15 నుండి 30 వరకు రాష్ట్ర వ్యాప్త సమరశీల ఉద్యమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటి సభ్యులు డబీర్కార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు రవినాయక్, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, తిరుపతి రాంమూర్తి, వాడపల్లి రమేష్, సైదులు, ధైద బిక్షం, రామారావు, వెంకట్‌రెడ్డి, సైదానాయక్, బాబునాయక్ పాల్గొన్నారు.

# సంఘం బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలి

*మిర్యాలగూడ క్రైం,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త*

సంఘం బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్ అన్నారు. బుధవారం పట్టణంలోని లక్ష్మీకళ్యాణ మండపంలో జాతీయ చేనేత ఐక్యవేదిక తెలంగాణ నల్లగొండ జిల్లా అధ్వర్యంలో నిర్వహించిన నూతన కమిటి ప్రమాణ సీకారానికి అయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం జిల్లా కమిటి అధ్యక్షులు తిరందాసు వేణుగోపాల్‌రావు అధ్యక్షతన రాష్ట్ర కమిటి అధ్వర్యంలో నూతన కమిటి ప్రమాణ సీకారం, అనంతరం నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి పోషం సునిత, గౌరవ సలహాకమిటి సభ్యులు చిలువేరు శంకర్, రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షులు పున్న రాములు, రాష్ట్ర ప్రధానకార్యదర్శి రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి రాపోలు వెంకటేశ్వర్లు, కార్యదర్శి యంగలి రాజు, వీరన్న, అర్గనైజింగ్ సెక్రటరీ చిలువేరు బిక్షం, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు ఎనగందుల క్రిష్ణవేణి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రావిరాల సునిత, రాష్ట్ర యువజన విభాగం



కార్యదర్శి శ్రీనివాస్, సంగిశెట్టి పరమేష్, పిల్లలమర్రి రవి, నరేష్, బ్రహ్మం, చంద్రశేఖర్, బిసి విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు మారం శ్రీనివస్, రాపోలు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల్లో బిఎస్ఎన్ఎల్ 4జి సేవలు

*చందంపేట,ఫిబ్రవరి 22,ప్రభాతవార్త:*

దేశవ్యాప్తంగా 4జి మొబైల్ కలెక్టివిటి లేని గ్రామాలకు సౌకర్యాలు కల్పించాలని టెలికమ్యూనికేషన్ శాఖ, కమ్యూనికేషన్స్ మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. ఇందులో భాగంగా 4జి సేవలు లేని గ్రామాలలో బిఎస్ఎన్ఎల్ టవర్ల ఏర్పాటుకు ప్రభుత్వం రెవెన్యూ ఫారెస్ట్ అధికారులతో సర్వే నిర్వహించి స్థలాన్ని సేకరించి బిఎస్ఎన్ఎల్ టెలీకాం సంస్థకు అందించారు. దీంతో మండలంలో నేటికి నెట్‌వర్క్ అందుబాటులో లేని పలు గ్రామాలకు,కొండ ప్రాంతాలకు 4జి కనెక్టివిటి మార్గ సులభతరం కానుంది.కాగా ఇటీవల 4జి నెట్‌వర్క్‌రాని కొన్ని గ్రామాలకు కేటాయించింది. దీంతోమండలంలో దాసర్లపల్లి, బుడ్డోనితండా, యపాలబయితండా ,యల్మల మంద, (చాపాల్‌గేట్) పాత కంబాలపల్లి, పొగిళ్ల, గువ్వలగుట్ట ప్రాంతాలను గుర్తించి టవర్ల ఏర్పాటుకు ,అటవీ ప్రాంతాల త్వరిత ఎన్ఓటి నిర్మాణ స్థలాలకు భూసేకరణ జిల్లా అధికారులతో అనుమతి పత్రాలను తీసుకున్నారు. <u>సౌత్‌జోన్‌లో మొదటి పూజ:</u>

మండలంలోయల్మల మంద గ్రామ పంచాయితీ పరిధిలోని చాపాల్‌గేట్ వద్ద బుధవారం బిఎస్ఎన్ఎల్ టవర్‌కోసం భూమి పూజ గ్రామస్తులతో నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎస్ఎన్ఎల్ టెలికాం సిజిఎం ఇ.శ్రీనివాస్



మాట్లాడుతతూ నెట్ రాని ప్రాంతాలను గుర్తించి బిఎస్ఎన్ఎల్ సేవలు అందుబాటులోని తీసుకురావాలని తమ సంస్థ సంకల్పించిందని తెలిపారు.మొదటిసారిగా ఈ గ్రామంలో పూజలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు.కంపెనీకి ఇండియాలో 26వేల టవర్లు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిజిఎం మురళి, నల్లగొండ జిఎం వెంకటేశం, సిఎండి బండోడా గ్రూప్ రాఘవేంద్రరావు, కాంగ్రెస్ పిసిసి మెంబర్, ఎపిసిఎస్ చైర్మన్ నర్సింహారెడ్డి, ఎంపిపి పార్వతి చందునాయక్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ లచ్చిరాంనాయక్,ఎంపిటిసి కోటి లక్ష్మణ్‌నాయక్, రంగయ్య, గ్రామ సర్పంచ్ నెహ్రూనాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పోషణ్ అభియాన్,సుపోషణ దివాస్ వేడుకలు

*చింతపల్లి,ఫిబ్రవరి 22,ప్రభాతవార్త:*

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పోషణ్ అభియాన్,సుపోషణ దివాస్ పథకం గర్భిణిలు, బాలింతలు,చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని చింతపల్లి మండల ప్రాదేశిక ఆరోగ్య వైద్యాధికారిణి డాక్టర్ శ్రీదేవి అన్నారు. బుధవారం చింతపల్లి ఐసిడిఎస్ ఆధ్వర్యంఓల వింజమూరు అంగన్వాడి కేంద్రంలో ఏర్పాటు చేసిన పోషణ్ అభియాన్,సుపోషణ దివాస్ కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడుతూ రక్తహీనత , పోషకారాలు తదితర విషయాలపై అవగాహన కల్పించారు. చిన్నారులలో ఎదుగుదల లేకపోవడం,తక్కువ బరువుతో శిశువు జన్మించడం రక్త హీనత,ప్రోటీన్ విటమిన్‌లు, ఐరన్‌లోపం వల్ల జరుగుతుందని అన్నారు. గర్భిణిలు, బాలింతలు చిన్నారులు పోషకాహార లోపాలను అధిగమించేలా మంచి ఆహారపు అలవాట్లను



అలవర్చుకోవాలని, స్థానికంగా లభించే పండ్లు, కూరగాయలు చిరు ధాన్యాలను తీసుకోవచ్చని అన్నారు. ఈ కార్యకమ్రంలో అంగన్వాడీ టీచర్ కృష్ణవేణి, సూపర్‌వైజర్ విజయ, ఎఎన్‌ఎంలు, ఆశావర్కర్లు,గర్భిణిలు, బాలింతలు,చిన్నారులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్ట్‌లను నిలిపివేయాలి

*త్రిపురారం,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త*



బిఆర్ఎస్ ప్రభుత్వంలో విపక్ష నాయకులపై నిర్భంధం పెరుగుతుందని, ప్రజావ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్న ప్రభుత్వంపై ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం చేస్తున్న కాంగ్రెస్ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడం సరైంది కాదని త్రిపురారం కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు అనుముల వెంకట్‌రెడ్డి అన్నారు. పార్టీ పిలుపు మేరకు ఛలో వరంగల్ కలెక్టరేట్ కార్యాలయ ముట్టడికి బయలుదేరుతున్న యువజన కాంగ్రెస్ నాయకులను త్రిపురారం మండల పోలీసులు ముందస్తు అరెస్ట్ చేయడం శోచనీయమన్నారు. అరెస్ట్ అయిన వారిలో యువజన కాంగ్రెస్ నాయకులు పిబి రవి, వెంకటేశ్వర్లు, సైదులు, బాలకృష్ణ, శంకర్, జితేందర్, నిఖీల్‌లున్నారు. అనంతరం వారిని వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు.



## నట్టల నివారణ మందుల పంపిణీ

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త*

మండలంలోని తొండల్‌వాయి గ్రామంలో మేకలకు మరియు గొర్రెలకు ఉచిత నట్టల నివారణ మందలు పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి ప్రారంభించారు.గొర్రెలు , మేకలలో నులిపురుగు సహా అన్ని రకాల నట్టలు పడిపోవడానికి ఈ నట్టలమందు పని చేస్తుందని ఆయన అన్నారు.ప్రతీ ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని ఆయన అన్నారు.కార్యక్రమంలో భాగంగా 5858 గొర్రెలకు మరియు 1922 మేకలకు నట్టల మందు త్రాగించినట్లు మండల పశువైద్య అధికారి డా॥ రవి తెలిపారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ చింత సుధాకర్, గొర్రెల మేకల సహకార సంఘం అధ్యక్షుడు దాసరి భూపాల్, చిన్ననారాయణపురం సర్పంచ్ కొత్తపల్లి నర్సింహ్మా, విఎల్ఓ



సుజాత, గోపాలమిత్ర రమేశ్, అంజి, మైత్రి, రైతులు బెల్లి శ్రీను, నరేశ్, విక్రం తదితరులు పాల్గొన్నారు.

## సర్వేంద్రియానాం నయనం ప్రధానం....

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త*

సరేంద్రియానాం నయనం ప్రధానం అనే నానుడిని నిజం చేయడం కోసమే ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన బృహత్తర కార్యక్రమమే కంటి వెలుగు అని మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.బుధవారం మడంలంలో దాసరిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.పేదలకు కార్పొరేట్ తరహాలో వైద్యం అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ దేశానికే ఆదర్శమని అన్నారు.కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా కంటి సమస్యతో బాధ పడుతున్న వారు కంటి పరీఓలు చేసుకుని అద్దాలు పొందాలని, కంటి ఆపరేషన్లు ఉంటే వైద్యులు పై స్థాయికి రిఫర్ చేస్తారని, ఇట్టి అవకాశాన్ని

## మన ఊరు మన బడి పథకంతో ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాలయాలు

**చింతపల్లి,ఫిబ్రవరి 22,ప్రభాతవార్త:**

మన ఊరు మన బడి పథకంతో ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాలయాలు కల్పించి పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కృసి చేస్తుందని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం చింతపల్లి మండలంలోని కురంపల్లి గ్రామంలో మన ఊరు, మన బడి మొదటి విడత కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యారంగ రక్షణకు శ్రీకారం చుట్టిందని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి పేద మద్యతరగతి పిల్లలకు ఉచితంగా కార్పోరేట్ విద్యను అందిస్తుందని తెలిపారు.మన ఊరు, మన బడి కార్యక్రమం ద్వారా గ్రామాలలో ఈ ఏడాదినుండి ఇంగ్లీష్‌మీడియం విద్యతో మౌలిక సదుపాయాల కల్పనకు శ్రీకారం చుట్టిందని, ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా నాణ్యమైన విద్య, మద్యాహ్న భోజనం,ఉచిత యూనిఫాం,పుస్తకాలు





తదితర వసతులు కల్పించిదన్నారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి కృషి చేస్తుందని.తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని,ప్రభుత్వం అందించే సదుపాయాలను వినియోగించుకోవాలని కోరారు. అనంతరం ఆయన చింతపల్లి మండలం పికె మల్లేపల్లిలోని సయ్యద్ హజ్రత్ అబాస్ దర్గాను దర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మత సామరస్యానికి ప్రతీక సయ్యద్ హజ్రత్ అబాస్ దర్గా అన్నారు. ఈ కార్యకమ్రంలో నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటి చైర్మన్ ,చింతపల్లి జెడ్‌పిటిసి కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణా వెంకట్‌రెడ్డి, దొంతం చంద్ర శేఖర్‌రెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు ఉజ్జిని విద్యాసాగర్‌రావు,పార్టీ మండల ప్రచార కార్యదర్శి వింజమూరి రవి, కుంభం శ్రీశైలంగౌడ్,ఈరటి మల్లేష్, అక్రమ్‌యాదవ్, బాదేపల్లి పులిరాజు, బాదేపల్లి నిరంజన్, విజయ్ స్థానిక సర్పంచ్ శ్రీనివాస్, ఎంపిటిసి , తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకుల ముందస్తు అరెస్టులు




**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త**

వరంగల్‌లో యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు తోట పవన్‌పై జరిగిన దాడికి తెలంగాణ యువజన రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి అదేశానుసారం అన్ని చోట్లా నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చిన నేపథ్యంలో నార్కట్లప్లి కాంగ్రెస్ పార్టీ నాయకులను స్థానిక పోలీసులు ముందస్తు అరెస్టులు చేపట్టారు.అరెస్టయిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు పోలస్ స్టేషన్ ఎదుటనే ధర్నా నిర్వహించి దాడులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.అరెస్టయిన వారిలో తొగురువెల్లి నాగరాజు,పెద్దింటి అనిల్ రెడ్డి, రెడ్డిపల్లి వెంకన్న, బోడ ప్రవీణ్, మందడి సంజీవరెడ్డి, దాసరి శివరాం రెడ్డి, శిలిగిరెడ్డి రాజశేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# అంగరంగవైభవంగా వీరభద్రస్వామి రథోత్సవం

### .హాజరైన పలువురు నాయకులు

**దేవరకొండ,ఫిబ్రవరి22,ప్రభాతవార్త:**

మండలంలోని కమలాపుర్ గ్రామంలో కొలువై ఉన్న భద్రకాళి సమేత వీర భద్రస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా రథోత్సవాన్ని మంగళవారం తెల్లవారుజామున అంగరంగవైభవంగా నిర్వహించారు. పచ్చటి తోరణాలు ,వివిద రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించిన రథంపై ఉత్సవ విగ్రహాలను ఆశీనులను చేసి అశేషజన వాహిని నడుమ రథోత్సవాన్ని నిర్వహించారు.దేవరకొండ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ ముఖ్య అతిథిగా హాజరై రథోత్సవంలో పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ప్రజా ప్రతినిధులు,ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.అదేవిదంగా కాంగ్రెస్ పార్టీ మాజి ఎమ్మెల్యే ,టిపిసిసి ప్రధాన





కార్యదర్శి నేనావత్ బాలునాయక్, టిపిసిసి సభ్యులు కేతావత్ బిల్యానాయక్,నేనావత్ కిషన్ నాయక్, పార్టీ నాయకులు హాజరై రథోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ప్రజా ప్రతినిధులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రథాన్ని ముందకు నడిపించి మొక్కులు తీర్చుకున్నారు.ఆలయ ద్వారం నుండి బయలుదేరిన ఈ స్వామివారి రథోత్సవం పుర వీధులగుండా సాగి తిరిగి ఆలయం చేరుకుంది.ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటివారు అన్ని ఏర్పాట్లు చేశారు. అదేవిదంగా ఎలాంటి ఘటనలు జరుగకుండా సిఐ శ్రీనివాస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. అనంతరం ఆలయ కమిటి సభ్యులు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్‌తోపాటు, పలువురు ప్రజా ప్రతినిధులను ఘనంగా సన్మానించారు. వివిద పార్టీల ప్రజా ప్రతినిధులు,ప్రజలు ఈ ఉత్సవంలో పాల్గొన్నారు.

భద్రకాళి సమేత వీర భద్రస్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేయాలి:

.....ఆలయ కమిటి సభ్యులు

దేవరకొండ మండలంలోని కమలాపూర్ గ్రామంలో కొలువై ఉన్న భద్రకాళి సమేత వీర భద్రస్వామి పురాతన దేవాలయాన్ని ప్రభుత్వం గుర్తించి అభివృద్ధి చేయాలని దేవాలయ కమిటి ప్రధాన కార్యదర్శి టివిఎన్‌రెడ్డి, ఉపాధ్యక్షులు మలిపెద్ది లక్ష్మినారాయణలు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా ఉన్న ఈ ఆలయానినికి నిధులు మంజూరుచేసి అభివృద్ధి చేయాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే రవీంద్రకుమార్ ఈ ఆలయానికి నిధులు మంజూరు చేసి పున: నిర్మాణం చేయాలని అసెంబ్లీలో మాట్లాడటం సంతోషకరమన్నారు. ఆలయాన్ని అభివృద్ధి చేయాలని ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఆలయ కమిటి సభ్యులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో స్వాగత్ హిల్స్ అధినేత టివీ.వీరారెడ్డి, శ్రీసాయి కార్‌డెకర్స్ అధినేత తాటికొండ లక్ష్మారెడ్డి ,ఉన్నారు.

## నకిరేకల్ మండలంలోని అన్ని గ్రామాలలో కోతుల బెడదను నివారణ చేయాలి

**నకిరేకల్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:**

సిపిఎం మండల కమిటి సమావేశము కామ్రేడ్ మర్రి వెంకటయ్య అధ్యక్షతన ఏర్పాటు చేయనైనది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో రైతులు కోతులతో నాన్న ఇబ్బందులకు గురి అవుతున్నారు. రైతులు పండించే ప్రత్తి పంటను, వరిపోలాలు పండ్ల తోటలు కూరగాయల తోటలను భీభత్సంగా తీవ్ర నష్టం చేయుచున్నాయి.మనుషులు మీద కోతులు ఎగబడి కరుస్తున్నాయి. రైతులు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. కావున మండలంలోని అధికారులు స్పందించి రైతులకు పంట నష్టం కాకుండా కోతుల బెడద నుండి రక్షించి



అన్ని గ్రామాల రైతులను ఆదుకోవాలని అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాలలో సాగర్ వాటర్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి రాచకొండ వెంకన్న మరియు పుట్ట సత్తయ్య, లగిశెట్టి శ్రీనివాస్, ఏర్కలి అంజయ్య, అక్కెనపల్లి సైదులు, ఆదిరాలదుర్గరావు మర్రి బక్కయ్య కోటిలింగం, కోటిలింగం, జిల్లా ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## దర్జీ కుటుంబానికి సహాయం అందించిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్

**నకిరేకల్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:**



నకిరేకల్ వీటి కాలనీలో అద్దెకి నివాసం ఉంటున్న గోపాల్ దర్జీ కుటుంబం 6 నెలల క్రితం బతుకమ్మ రోజు పూల కోసం వెళ్లి వంతెన నుండి ప్రమాదవశాత్తు కింద పడటంతో 4చోట్ల కాళ్ళు మరియు చేతులు విరిగి పూర్తిగా మంచానికే పరిమితం అయ్యారు. నిరుపేద కుటుంబం భార్య ధనమ్మ అనారోగ్యం దృష్టా ఏమి పని చేయలేని స్థితి. ఈ నిరుపేద కుటుంబంకి లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ వారు రెండు నెలలకి సరిపడు నిత్యావసరాలు, 50కేజీల బియ్యం, మందులకు రూ. 3000 ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మదేవర నరేష్, గుండ్ల సైదులు, మంటిపల్లి కృష్ణప్రసాద్, పాల్గన్నారు. వారు లిటిల్ సోల్జర్స్

## తెలంగాణ రాష్ట్ర పశుగ్రామీణాభివృద్ధి సంస్థ

**జిల్లా పశుగణాభివృద్ధి సంఘం, నల్లగొండ**

ఉమ్మడినల్లగొండ జిల్లాలో మైత్రి కేంద్రము ఏర్పాటుకు అభ్యర్థుల దరఖాస్తు గురించిజిల్లా పశుగణాభివృద్ధి సంఘం నల్లగొండ వారి ఆధీనంలో మైత్రి కేంద్రముల ఏర్పాటు గురించి దిగువ తెలిపిన గ్రామాలలో అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నది. మైత్రి మల్టిపర్పస్ ఆర్టిఫిషియాల్ ఇన్ఫర్‌మేషన్ టెక్నిషియాన్ ఇన్ రూరల్ ఇండియా) అభ్యర్థికి కృత్రిమ గర్భదారణ యందు శిక్షణ ఇప్పించి సామాగ్రి ఇచ్చెదము. వీరు గ్రామాలలో రైతులు పాడి పశువులకు కృత్రిమ గర్భదారణ చేయవలసి ఉంటుంది. ఎటువంటి జీతభత్యములు ఉండవు, స్వయం ఉపాధి కార్యక్రమము. యాదాద్రి భువనగిరి జిల్లా : 1. పాముకుంట (రాజుపేట), 2. సింగారం (ఆత్మకూర్), 3 పొద్దుటూర్ (వలిగొండ), 4. గుర్నాదపల్లి (వలిగొండ)సూర్యాపేట: 1 తిమ్మాపురం (అర్వపల్లి), 2. కరక్కాయలగూడెం (హుజూర్‌నగర్)నల్లగొండజిల్లా: 1. మడమడక (దేవరకొండ), 2. చీకటిమామిడి (మునుగోడు), 3 ఆరెగూడెం(చిట్యాల), 4. రామానుజపురం (శాలిగౌరారం), 5. పిట్టంపల్లి (కట్టంగూర్)నిబందనలు: 1. 10వ తరగతి ఉత్తీర్ణులు అయి ఉండాలి.2. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు 18 నుండి 35 సంవత్సరాలు మధ్య ఉండాలి.3.ఫోటోతో కూడిన స్థానిక నివాస ధృవపత్రం కాపీ (ఆధార్ లేదా రేషన్‌కార్డు ) జతపర్చాలి.4. అభ్యర్థులు సంబంధిత కేంద్రము/కేంద్రమునకు సమీప గ్రామ అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి.5. కృత్రిమ గర్భదారణ యందు గతంలో సాంకేతిక శిక్షణ పొందిన వారు వుంటే ప్రాధాన్యత ఇవ్వబడును.6. దరఖాస్తులను తేది 4/3/2023 సాయంత్రం 5 గంటల లోపు కార్యనిర్వహణాధికారి/సహాయ సంచాలకులు కేంద్రికృత వీర్య సేకరణ కేంద్ర/జిల్లా పశుగణాభివృద్ధి సంఘం, పానగల్‌రోడ్, నల్లగొండ వారి కార్యాలయములో అందచేయాలి.

ఇతర వివరాలకు హైద్రాబాదన ఆర్‌డిడి మల్లేపల్లి ఐటిఐ కార్యాలయంలో సంప్రదించగలరు. ఈక్రింది ట్రేడ్‌లలో సీట్లు కలవు కో.పా. 05, డ్రాఫ్ట్స్ మన్ సివిల్ 2, ఎలక్ట్రీషియన్ 2, ఫిట్టర్ 2, మెకానిక్ డిజిల్ 5, సీట్లు కలవు. ఇట్టి అవకాశమునకు చివరి తేది :28/2/2023, సమాచారం కొరకు 9505275170, 6281529209, 8341387860 సంప్రదించగలరు.

# గిరిజన అభ్యున్నతే ధ్యేయం..

**- ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు - బంజారాభవన్ ప్రారంభం- కాంగ్రెస్, బిజెపిలు ప్రజలను మభ్యపెట్టే మాటలే చెబుతారు - సంత్ సేవాలాల్ జయంతిని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి - మంత్రి సత్యవతి రాథోడ్**



*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి గిరిజనుల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలంగాణరాష్ట్ర గిరిజన సంక్షేమ, స్త్రీ సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. బుధవారం హుజూర్‌నగర్‌లోని ఫణిగిరి శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం (గట్టు) వద్ద రూ.1 కోటి 50 లక్షలతో నిర్మించిన బంజారా భవన్‌ను రాజసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డిలతో కలిసి మంత్రిసత్యవతి రాథోడ్ ప్రారంభించారు. అలాగే శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉప ఎన్నికల సమయంలో హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని ప్రతి గిరిజనతండాలో తిరిగానని గుర్తు చేశారు. అపుడే గిరిజన తండాలలో ఉన్న సమస్యలను ముఖ్యమంత్రి కెసిఆర్‌కు తెలియజేయడం జరిగిందన్నారు. అందులో భాగంగానే తండాలను గ్రామపంచాయితీలుగా చేయడం జరిగిందని తెలిపారు.3500 తండాలను గ్రామపంచాయితీలుగా మార్చిన ఘనుడు కెసిఆర్ అని కొనియాడారు. త్వరలోనే మిగిలిపోయినతండాల గ్రామపంచాయితీ భవనాలకు నిధుల మంజూరు జీవోను విడుదల చేస్తామన్నారు. హుజూర్‌నగర్‌లో 70సంవత్సరాలలో చేయలేని అభివృద్ధిని కేవలం మూడున్నర ఏళ్లలోనే చేయడం ఎంతో అభినందనీయమన్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా 70 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో 90 గురుకులాలు కూడా ఏర్పాటు చేయలేని దుస్థితిలో గత ప్రభుత్వాలు ఉన్నాయని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత 1,085 గురుకులాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ప్రజలకు అబద్దాలు మాత్రమే చెపుతాయని, బిఆర్ఎస్ ప్రభుత్వం చెప్పిన మాటను నిలబెట్టుకుంటుందని అందుకే ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం జర్గుగుతుందన్నారు. అందుకు నిదర్శనమే ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12కు 12 నియోజకవర్గాలు కెసిఆర్‌కు మద్దతు గా నిలవడమేనన్నారు. కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ది ఉంటే గిరిజన రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన ఘనంగా చేసి పెంచే దమ్ము ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. అలాగే ట్రైబల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసే సత్తా ఉందాఅన్నారు. 15కోట్ల మంది గిరిజనుల ఆరాధ్య దైవమైన శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను కే ంద్ర ప్రభుత ్వం అధికారికంగా నిర్వహించాలని అందుకు సంబంధించిన జీవోలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో గిరిజన్ భవన్‌ను ఏర్పాటు చేయాలని, 15కోట్ల మంది బంజారా ప్రజలు మాట్లాడుతున్న గోరుగోలి భాషను 8వ షెడ్యూల్‌లో చేర్చి బంజారా భాషను అధికార భాషగా ప్రకటించాలన్నారు. బడుగుల లింగయ్యయాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైద్రాబాద్ నడిబొడ్డున ఉన్నటువంటి బంజారాహిల్స్‌లో రూ.25 కోట్లతో బ ంజారా భవన్‌ను నిర్మిస్తుందని తెలియజేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇంటింటికి చేరుతున్నాయని అన్నారు. హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ గిరిజన,శిశుసంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాదోడ్ నిధుల నుండే మంజూరు చేసిన రూ.కోటి 50 లక్షలతో బంజారా భవన్‌ను నిర్మించడం జరిగిందన్నారు. ఆమె నిధులతో నిర ్మించిన బంజారాభవన్‌లో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి రోజున సత్యవతిరాథోడ్ చేతుల మీదుగా ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమన్నారు. నిరంతరం ప్రజలలో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రికెసిఆర్ ఆశీర్వాదంతో రూ.3750 కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి సాధిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటి ట్రైబర్ వెల్ఫేర్ స్కూల్‌ను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార ్యక్రమంలోహుజూర్‌నగర్ మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర ్మన్ జక్కుల నాగేశ్వరరావు, మాజీ మున్సిపల్‌చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, బెల్లంకొండ అమర్‌గౌడ్, కౌన్సిలర్లు, బిఆర్ఎస్ కార్యకర్తలు, గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

*కోదాడ టౌన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త*

నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగ యువతకు ప్రైవేట్, కార్పోరేట్ రంగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ నెల 25న కోదాడలో మెగా జాబ్‌మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందున నిరుద్యోగ యువతీ యువకులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, నియోజకవర్గ మాజీ ఇంచార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి యెర్నేని వెంకటరత్నంబాబు, మాజీ డిసిసిబి అధ్యక్షుడు ముత్తవరపు పాండురంగారావులు కోరారు. బుధవారం స్థానిక పెరిక భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అనేక ప్రభుత్వ రంగ ఉద్యోగ నోటిఫికేషన్లు వచ్చి చాలా వరకు ఉద్యోగాలు పొందినప్పటికీ కోదాడ నియోజకవర్గ పరిధిలో అనేక మంది నిరుద్యోగ యువతీ యువకులు ప్రైవేట్, కార్పోరేట్ రంగాల్లో ఉద్యోగాల కల్పనకు 72 బహుళజాతి కంపెనీల్లో ఈ ప్రాంత యువతీ యువకులు ఉద్యోగాలు పొందాలని అందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. బహుళజాతి కంపెనీల హెచ్ఆర్‌లు మన్మోహన్, రామ్ చల్ల, రమాకాంత్‌రెడ్డిలు మాట్లాడుతూ విద్యార్థులు తమ వెంట ఆధార్ కార్డు, ఐదు బయోడేటా ఫామ్‌లు తీసుకుని రావాలని తెలిపారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని లేని పక్షంలో స్పాట్ రిజిస్ట్రేషన్ కూడా చేసుకునే సదుపాయం కలదని తెలిపారు. 20 కన్నా ఎక్కువ కంపెనీలు స్పాట్‌లోనే అపాయింట్‌మెంట్ లెటర్ ఇవ్వడానికి అవకాశం ఉందని, విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో చిలుకూరు జడ్పీటీసీ బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, అనంతగిరి జడ్పీటీసీ కొణతం ఉమ శ్రీనివాసరెడ్డి, చిలుకూరు ఎంపిపి బండ్ల ప్రశాంతి కోటయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ, కౌన్సిలర్లు పెండెం వెంకటేశ్వర్లు, తిపిరిశెట్టి సుశీల రాజు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతకు తప్పని అవస్థలు

*నడిగూడెం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త*

అన్నం పెట్టే రైతన్నకు అవస్థలు తప్పడం లేదు. ప్రతి సంవత్సరం ఏదో ఒక ప్రతిబంధకంతో ఇబ్బందులు పడుతున్నారు. పంట చేతికొచ్చే సమయానికి అకాల వర్షాలు కురవడం, తెగుళ్ల సోకడం, పంట దిగుబడి తగ్గడం తదితర సమస్యలు రైతులను వెంటాడుతున్నాయి. సమస్యలను అధిగమించేందుకు రైతులు తీసుకుంటున్న చర్యలు ఆశించిన ఫలితాలు ఇవ్వడం లేదు. పెట్టుబడి పెరిగి రైతులపై భారం పడుతుంది. ఆరుగాలం కష్టించినప్పటికీ ఆశించిన దిగుబడి రావడం లేదు. పెట్టిన పెట్టుబడి సైతం కూడా పూడడం లేదు. ఫలితంగా అప్పులపాలవ్వాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ యాసంగిలో వరి సాగు చేసిన రైతులు ఏదో ఒక సమస్యను ఎదుర్కొంటున్నారు. ఒకటి కాగానే మరొక సమస్య ఉత్పన్నమవడంతో పాలుపోవడం లేదు. ఈ యాసంగిలో పొట్ట దశలో ఉన్న వరి పైర్లకు అగ్గి తెగులు సోకడంతో వ్యవసాయశాఖ అధికారుల సూచనలు పాటించి మందులను పిచికారీ చేసి అగ్గి తెగులు నివారణకు చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలో వేల రూపాయలు వెచ్చించాల్సిన పరిస్థితి నెలకొంది. ఆ తరువాత త్రీ ఫేస్ కరెంట్ సరిగా ఇవ్వకపోవడంతో రైతులు ఆందోళనలు చేపట్టారు. విద్యుత్ సబ్‌స్టేషన్లను ముట్టడించారు. రహదారులపై రాస్తారోకోలు, ధర్నాలు నిర్వహించారు. స్పందించిన ప్రభుత్వం సక్రమ విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకుంటి. రైతులు ఇప్పుడిప్పుడే తేరుకుంటున్న సమయంలో వ్యవసాయానికి విద్యుత్ సరఫరాలో అప్ అండ్ డౌన్ సమస్య ఏర్పడింది. విద్యుత్ సరఫరాలో హెచ్చుతగ్గులు చోటుచేసుకోవడంతో విద్యుత్ మోటార్లు కాలిపోయి రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. 5 హెచ్‌పి విద్యుత్ మోటార్లను రూ. 35 వేల నుండి 40 వేలు చెల్లించి కొనుగోలు చేసుకున్నారు. లో, హైవోల్టేజి కారణంగా కాలిపోతుండడంతో వేల రూపాయలు వెచ్చించి మరమ్మత్తులు చేయించుకోవాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ట్రాన్స్‌కో అధికారులకు విన్నవించినప్పటికీ ఫలితం లేకుండా పోతుందని తద్వారా తమపై ఆర్థిక భారం పడుతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. విద్యుత్ వస్తూ పోతూ ఉండడం, మోటార్లు కాలిపోవడానికి మరో కారణంగా చెప్పవచ్చు. విద్యుత్ సిబ్బంది ఫీడర్స్ వారీగా విద్యుత్‌ను ఆన్ చేయకుండా ఒకేసారి ఆన్ చేయడంతో సరఫరాలో అప్ అండ్ డౌన్ సమస్య ఏర్పడుతున్న ఫలితంగా మోటార్లు కాలిపోతున్నాయని రైతులు వాపోతున్నారు. ముఖ్యంగా వ్యవసాయ బావులు, బోర్ల కింద వరి సాగు చేసిన రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. ఇదిలా ఉండగా గ్రామాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు కూడా లో, హైవోల్టేజి కారణంగా కాలిపోతున్నాయి. రైతుల సహకారంతో విద్యుత్ సిబ్బంది కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లను రిపేరింగ్ సెంటర్స్‌కు తరలిస్తున్నారు. సహకరించకపోతే వరి పైర్లు ఎండిపోతాయని ఆందోళన చెందుతున్న రైతులు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందిస్తున్నారు. గతంలో ట్రాన్స్‌ఫార్మర్లకు, మోటార్లకు కెపాసిటర్లను ఏర్పాటు చేశారు. వీటి ఏర్పాటుతో విద్యుత్ సరఫరాలో అప్ అండ్ డౌన్ అయినప్పటికీ మోటార్లు కాలకుండా ఉపయోగపడేవి. ప్రస్తుతం కెపాసిటర్లను ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడంతో విద్యుత్ సరఫరాలో సమస్యలు ఏర్పడుతున్నాయని పలువురు రైతులు అంటున్నారు. ఫిబ్రవరి మాసంలోనే వ్యవసాయ రంగానికి ఇచ్చే విద్యుత్ సరఫరాలో సమస్యలు ఏర్పడితే మార్చి, ఏప్రిల్ మాసాలను తలుచుకుని రైతులు ఆందోళన చెందుతున్నారు. బోర్లు, బావుల కింద సాగు చేసిన వరి పైర్ల పరిస్థితి ఎలా ఉంటుందోనని ఆందోళన చెందుతున్నారు. పరిస్థితి ఇదే విధంగా కొనసాగితే వరి పైర్లు ఎండిపోక తప్పదంటున్నారు. రైతులు ఇటీవల కాలంలో శ్రమను తగ్గించుకునేందుకు గాను ఆటోమేటిక్ స్టార్టర్లను ఏర్పాటు చేశారు. పొద్దస్తమానం పొలాల వద్ద కాపలా లేకుండా ఉండేందుకు శ్రమను తగ్గించుకునేందుకు గాను ఆటోమేటిక్ స్టార్టర్లను ఏర్పాటు చేయగా ట్రాన్స్‌కో అధికారులు తొలగించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నీరు వృధా కావడంతో పాటు తాగు, సాగు నీటి సమస్య ఏర్పడుతుందని ఉద్దేశ్యంతో ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగిస్తుండడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నష్టం వాటిల్లకుండా అధికారులు చూడాలని రైతులు కోరుతున్నారు. లో, హైవోల్టేజి సమస్యను నివారించాలని, మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోకుండా కెపాసిటర్లను ఏర్పాటు చేయాలని, ప్రస్తుతం ఏర్పాటు చేసిన ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగించవద్దని రైతులు కోరుతున్నారు. కెపాసిటర్లను ఏర్పాటు చేయాలి: ఎం. నర్సింహారావు, రైతు లోవోల్టేజి కారణంగా ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ మోటార్లు కాలిపోతున్నందున కెపాసిటర్లను ఏర్పాటు చేయాలి. ప్రభుత్వమే గతంలో కెపాసిటర్లను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం కెపాసిటర్లను తీసివేయడంతో సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. తద్వారా వరి పైర్లు ఎండిపోయి రైతులు నష్టపోతున్నారు. ఫీడర్స్ వారీగా సమయాన్ని నిర్ణయించి విద్యుత్ సరఫరా చేయాలి. ఒకేసారి ఫీడర్స్ అన్నీ ఆన్‌చేస్తే విద్యుత్ సరఫరాలో అప్ అండ్ డౌన్ సమస్య ఏర్పడుతుంది. ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగించకుండా రైతులను ఆదుకోవాలి.

